RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 359 గురువారం 31 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## కాళేశ్వరం కమిషన్ రిపోర్టుతో

# అసెంబ్లీలో చర్చ!

- కీలక నిర్ణయాల దిశగా రేవంత్ ప్రభుత్వం..!
- కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై ఉత్కంఠ , ముగియనున్న జస్టిస్ ఘోష్ కమిషన్ గడువు
- ఇప్పటికే కాళేశ్వరం కమిషన్ విచారణ పూర్తి, ఫైనల్ రిపోర్టుపై పీసీ ఘోష్ సంతకం
- ఆగస్టు 1వ తేదీ లేదా 2వ తేదీన తెలంగాణ ప్రభుత్వానికి కాళేశ్వరం రిపోర్ట్
- కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌లో ఏయే అంశాలు చేర్చారనే అంశం ఉత్కంఠ
- గత ప్రభుత్వం కాళేశ్వరంలో భారీగా అవినీతికి పాల్పడిందనే ఆరోపణలు
- జస్టిస్ ఘోష్ కమిషన్‌తో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించింది కాంగ్రెస్ ప్రభుత్వం
- మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్, ఈ ప్రాజెక్ట్‌లో పనిచేసిన అధికారులని క్షుడా విచారించిన కమిషన్



హైదరాబాద్ : కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై ఉత్కంఠ నెలకొంది. జస్టిస్ ఘోష్ కమిషన్ గడువు ముగియనుంది. ఇప్పటికే కాళేశ్వరం కమిషన్ విచారణ పూర్తయింది. ఫైనల్ రిపోర్టుపై పీసీ ఘోష్ సంతకం చేయనున్నారు. - మిగతా 2 లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భేటీ

- జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సమావేశం
- సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్
- పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌పై చర్చ
- ఈ నెల 31 నుంచి వచ్చే నెల 4 వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు
- ఆగస్టు 5, 6, 7 తేదీల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో చేపట్టాల్సిన కార్యాచరణ వీరి మధ్య చర్చకు వచ్చింది



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని - మిగతా 2 లో

## జీఎస్ఎల్వీ - ఎఫ్ 16 విజయవంతం ఇస్రోకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు




- ప్రయోగం విజయవంతమైన సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలను అభినందించారు
- ఈ విజయం భారత అంతరిక్ష పరిశోధన ప్రయాణంలో కీలకమైన మైలురాయిగా నిలిచిపోతుందని సీఎం అన్నారు
- "ఇస్రో, నాసా సంయుక్తంగా చేపట్టిన ఎర్త్ అబ్జర్వేషన్ మిషన్
- నిసార్ ఎర్త్ అబ్జర్వేషన్ మిషన్ అంతర్జాతీయ శాస్త్రీయ సహకారంలో ముందడుగు

## సింధూ జలాల ఒప్పందం పై కీలక ప్రకటన చేసిన జై శంకర్

- సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని వెల్లడి
- నీరు, రక్తం కలిసి ప్రవహించవని పునరుద్ఘాటన
- నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను మార్చవచ్చని మోదీ నిరూపించారని వ్యాఖ్య
- ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న చర్యలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు



పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఆయన పునరుద్ఘాటించారు. రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడే వరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని తేల్చి చెప్పారు. సింధూ జలాల ఒప్పందం - మిగతా 2 లో

## ' నిసార్ ' ప్రయోగం విజయవంతం

- నింగిలోకి దూసుకెళ్లిన GSLV-F16' రాకెట్
- రోదసి నుంచి ' నిసార్ ' కన్ను
- ఇది ప్రకృతి వైపరీత్యాలను ఎలా ట్రాక్ చేస్తుందంటే?
- ఇకపోతే ' నిసార్ ' ఉపగ్రహం అంతరిక్షం నుంచి భూమిపై ఒక సెంటీమీటరు కంటే తక్కువ వైశాల్యాన్ని కూడా హైరిజల్యూషన్?లో? చిత్రాలు తీయగలదు
- రోజుకు 14 సార్లు భూమిని చుట్టుముడుతుంది
- భూ ఉపరితంపై ప్రతి కదలిక లేదా మార్పును ప్రతి 12 రోజులకు రెండుసార్లు స్కాన్ చేస్తుంది




## రష్యాలో 8.8 తీవ్రతతో భారీ భూకంపం




- సునామీ హెచ్చరిక జారీ, భారతీయులకు అలర్ట్
- రష్యాలో భారీ భూకంపం- రిక్టర్ స్కేల్‌పై 8.8 తీవ్రత
- అప్రమత్తంగా ఉండాలని ట్రంప్ పోస్ట్
- భూకంపం కారణంగా రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పంతో పాటు జపాన్‌కు కూడా సునామీ హెచ్చరికలు జారీ

## ఏపీ లిక్కర్ స్కాంలో

# సంచలనం

- ఫాం హౌస్‌లో రూ.11 కోట్లు స్వాధీనం
- శంషాబాద్‌లో అక్రమ మద్యం నగదు డంప్‌ను పట్టుకున్న ఏపీ సిట్
- సులోచన ఫార్మ్ గెస్ట్‌హౌస్‌లో 12 అట్టపెట్టెల్లో దాచిన నగదు పట్టివేత
- జగన్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న భారీ మద్యం కుంభకోణానికి సంబంధించిన సంచలన విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి
- తెలంగాణ రాష్ట్రం శంషాబాద్‌లో మెరుపు దాడులు నిర్వహించిన ఏపీ సిట్ అధికారులు
- పెద్ద మొత్తంలో నగదు పట్టుకుని సీజ్ చేసిన ఏపీ సిట్
- కేసులో ఏ40 నిందితుడిగా ఉన్న వరుణ్ పురుషోత్తం ఇచ్చిన సమాచారం మేరకు 12 బాక్సుల్లో నిల్వ ఉంచిన 11కోట్ల రూపాయలను సీజ్



గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న భారీ మద్యం కుంభకోణానికి సంబంధించిన సంచలన విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం శంషాబాద్‌లో మెరుపు దాడులు నిర్వహించిన ఏపీ సిట్ అధికారులు పెద్ద మొత్తంలో నగదు పట్టుకుని సీజ్ చేశారు. కేసులో ఏ40 నిందితుడిగా ఉన్న వరుణ్ పురుషోత్తం ఇచ్చిన సమాచారం మేరకు 12 బాక్సుల్లో నిల్వ ఉంచిన 11కోట్ల రూపాయలను సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, కాచారం గ్రామంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో ఈ సోదాలు జరిగాయి. వర్ధమాన్ కళాశాల ఎదురుగా ఉన్న కాచారం గ్రామంలోని ఈ గెస్ట్ హౌస్ తీగల బాలారెడ్డి పేరు మీద ఉంది. రాజ్‌కేసిరెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు, జూన్ 2024లో వినయ్ అనే వ్యక్తి సహాయంతో వరుణ్ పురషోత్తం రూ.11 కోట్ల నగదు ఉన్న 12 పెట్టెలను ఆఫీస్ ఫైళ్ల పేరుతో ఇక్కడికి తెచ్చి ఉంచినట్లు సిట్ అధికారుల బృందం గుర్తించింది. పట్టుబడిన నగదుపై ఈడీ, ఐటీ దృష్టి సారించే అవకాశం ఉంది. రూ. 3,500 కోట్లకు పైగా అక్రమాలు : - మిగతా 2 లో

## సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు వరుస భేటీలు

- సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం బిజీబిజీ
- ఇవాళ నాలుగో రోజు పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు వరుస సమావేశాలు
- కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్, మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్
- టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశం



సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటనలో బిజీబిజీగా ఉంది. ఇవాళ నాలుగో రోజు పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), c - మిగతా 2 లో

## ఏపీలో జీసీసీ ఏర్పాటు చేయండి

- ఏబీమ్ కన్సల్టింగ్ సంస్థను కోరిన మంత్రి నారా లోకేశ్
- సింగపూర్ లో పర్యటిస్తున్న చంద్రబాబు, నారా లోకేశ్, ఇతర మంత్రులు
- ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజుతో మంత్రి లోకేశ్ భేటీ
- విశాఖను ప్రాంతీయ కేంద్రంగా ఎంపిక చేసుకోవాలని సూచన
- ఇటీవలే ఏఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖలో జీసీసీ ఏర్పాటుకు ఎంఓయూ కుదుర్చుకుందని గుర్తుచేశారు




ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయాలని ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఏబీమ్ కన్సల్టింగ్ సంస్థను కోరారు. సింగపూర్‌లో ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజుతో మంత్రి లోకేశ్ బుధవారం నాడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విశాఖపట్నం ఐటీతో పాటు డేటా సిటీగా అభివృద్ధి చెందుతోందని, జీసీసీ సెంటర్ల ఏర్పాటుకు అనేక అంతర్జాతీయ - మిగతా 2 లో

# సంపాదకీయం

## దివ్య విజయం



ఫిడే మహిళల చెస్ ప్రపంచకప్‌లో చాంపియన్‌గా అవతరించి పందొమ్మిదేళ్ల దివ్యా దేశ్‌ముఖ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఫైనల్లో తనకంటే ఎంతో అనుభవజ్ఞురాలైన తెలుగమ్మాయి కోనేరు హంపిపై విజయం సాధించి చిరుప్రాయంలోనే ప్రపంచకప్ గెలిచిన చరిత్ర సృష్టించింది. టైటిల్ కోసం ఇద్దరు భారతీయులు పోటీపడటం ఇదే మొదటిసారి. ఇక, గతంలో ఆనంద్ రెండు పర్యాయాలు ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచినా, మహిళల్లో భారత్ నుంచి మొట్టమొదటి చాంపియన్ దివ్య. నాగ్‌పూర్‌లో వైద్యులైన అమ్మానాన్నల ప్రోత్సాహమే అండగా దివ్య చదరంగ ప్రస్థానం సాగింది. అండర్%-%7 అమ్మాయిల విభాగం జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించడం ఆమె సహజ ప్రజ్ఞను చాటింది. అండర్%-%9 విభాగంలో ఆమె జాతీయ చాంపియన్. మరుసటి ఏడాది ఆసియా స్కూల్ చెస్ అండర్%-%10 విభాగంలో ప్రపంచ టైటిల్ గెలిచి చిచ్చరపిడుగు అనిపించుకుంది. పన్నెండేళ్లకే ఇంటర్నేషనల్ మాస్టర్ హోదా అందుకుంది. వరల్డ్ యూత్ చెస్, ఆసియా టైటిల్, ప్రపంచ జూనియర్ చెస్ చాంపియన్‌షిప్.. ఇలా చిరుప్రాయంలోనే అనేక టైటిళ్లు కొల్లగొట్టింది. నిరుడు సహచర క్రీడాకారిణులతో కలిసి ప్రతిష్ఠాత్మక చెస్ ఒలింపియాడ్‌ను భారత్ అందుకోవడంలో కీలక భూమిక పోషించింది. సీనియర్ టోర్నమెంట్లలో ఆడిన అనుభవం అంతగా లేకున్నా, తాజా ప్రపంచకప్‌లో దూకుడైన ఆటతో గ్రాండ్‌మాస్టర్లను కంగుతినిపించింది. తనకంటే మెరుగైన రేటింగ్ ఉన్న ద్రోణవల్లి హారికను క్వార్టర్స్‌లో, చైనా స్టార్ క్రీడాకారిణి టాన్ జోంగ్యీని సెమీఫైనల్లో ఓడించి దివ్య ఆత్మవిశ్వాసాన్ని ప్రోది చేసుకుంది. ఇక అసలైన ఆఖరి పోరాటంలో తనకంటే రెట్టింపు వయసున్న హంపిపై విజయం సాధించి ప్రపంచకప్ ట్రోఫీని సగర్వంగా అందుకుంది. ఈ క్రమంలోనే చదరంగ క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యమైన గ్రాండ్‌మాస్టర్ హోదాను దక్కించుకుంది. హంపి, హారిక, వైశాలి తర్వాత గ్రాండ్‌మాస్టర్‌గా అవతరించిన నాలుగో భారత క్రీడాకారిణిగా శిఖరాగ్రానికి చేరుకుంది. దివ్య ఫ్యాషన్‌కూ ప్రాధాన్యమిస్తుంది. నవతరం అమ్మాయిలకు తగ్గ దుస్తులు ధరించడం, జుట్టును వదిలేయడం ఆమెకు ఇష్టం. వీటిపై గతంలో దివ్య ఎన్నో విమర్శలు ఎదుర్కొంది. 'అమ్మాయిల ఆటతీరును, వారి బలాలను చూడండి. అంతేకానీ, ఇతర విషయాలను కాదు. నేను వీటిని పట్టించుకోను.అందరూ నాలా ఉండకపోవచ్చు. కొందరు ఇలాంటి మాటలు భరించలేక ఆటకు దూరమవుతారు. ఇలాంటి పరిస్థితిని ఎవరికీ రానివ్వొద్దు' అంటూ విమర్శకులకు దీటుగా బదులిచ్చింది ఆమె. తన ఆటతో, ఆత్మవిశ్వాసంతో ఈ తరానికి స్ఫూర్తిగా నిలిచింది. విశ్వనాథన్ ఆనంద్ దశాబ్దాల తరబడి భారత చదరంగానికి చుక్కానిలా నిలిచారు. ఐదు పర్యాయాలు ప్రపంచ చాంపియన్‌గా నిలిచి చెస్‌లో దిగ్గజస్థాయిని అందుకున్నారు. ఆ తర్వాత భారత్ నుంచి కొందరు ఆటగాళ్లు వచ్చినా నిలదొక్కుకోలేకపోయారు. కానీ, గత దశాబ్దకాలం నుంచి పరిస్థితి మారింది. ఆనంద్ మార్గదర్శకత్వంలో ఎందరో క్రీడాకారులు వెలుగులోకి వచ్చారు. 1999 నాటికి దేశంలో ముగ్గురే గ్రాండ్‌మాస్టర్లు ఉంటే.. ఇప్పుడు ఆ సంఖ్య 88కి చేరింది. భారత్‌లో చెస్ ఎదుగుదలకు ఇది సంకేతం. గుకేశ్, ప్రజ్ఞానంద, అర్జున్ ఇరిగేసిలాంటి ఆటగాళ్లు పిన్న వయసులోనే గ్రాండ్‌మాస్టర్లుగా అవతరించారు. అమెరికా, రష్యా, నెదర్లాండ్స్ లాంటి దేశాలను తలదన్నే స్థాయిలో ఎక్కువగా గ్రాండ్‌మాస్టర్లు భారత్‌లో రూపు దిద్దుకుంటున్నారు. ఆనంద్ ఘన వారసత్వాన్ని అందిపుచ్చుకుంటూ జూనియర్ ఆటగాళ్లు తమ మస్తిష్కానికి పదును పెడుతున్నారు. గతేడాది గుకేశ్ ప్రపంచ చాంపియన్‌గా అవతరిస్తే, చెస్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఒలింపియాడ్ పురుషులు, మహిళల ట్రోఫీలను భారత జట్లు గెలుచుకున్నాయి. నిరుడు మహిళల ప్రపంచ ర్యాపిడ్ చాంపియన్‌షిప్‌ను హంపి దక్కించుకుంటే, ఇప్పుడు మహిళల ప్రపంచకప్‌ను దివ్యా దేశ్‌ముఖ్ సొంతం చేసుకుంది. ప్రస్తుతం ప్రపంచ చదరంగంలో మనోళ్ల ఆధిపత్యం సాగుతోందనడానికి ఈ విజయాలే తార్కాణం.

## సింధూ జలాల ఒప్పందంపై కీలక ప్రకటన చేసిన జై శంకర్

**మొదటిపేజీ తరువాయి –** కుదుర్చుకున్న సమయంలో అధికారంలో ఉన్న పాలకులు భారత రైతుల ప్రయోజనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. నెహ్రూ హయాంలోని తప్పిదాలను సరిదిద్దలేమని గతంలో 60 ఏళ్లు పాలించిన వారు చెబుతూ వచ్చారని, అయితే మోదీ ప్రభుత్వం వాటిని మార్చవచ్చని నిరూపించిందని అన్నారు.ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న చర్యలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందానికి అవసరమైన మార్పులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఐక్యరాజ్యసమితి తొలిసారి తన నివేదికలో ప్రస్తావించిందని ఆయన గుర్తు చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భేటీ



**మొదటిపేజీ తరువాయి –** ముఖ్యమంత్రి నివాసంలో వారు భేటీ అయ్యారు. తెలంగాణలో పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌లపై ఢిల్లీలో పోరాడేందుకు కార్యాచరణపై చర్చించారు. దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది.ఈ నెల 31 నుంచి వచ్చే నెల 4 వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో చేపట్టాల్సిన కార్యాచరణ వీరి మధ్య చర్చకు వచ్చింది. ఆగస్టు 5న పార్లమెంటు ఉభయసభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టాలని నిర్ణయించారు.మరుసటి రోజు అంటే 6న జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, బీసీ సంఘాల నేతలు పాల్గొంటారు. 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం అందజేస్తారు. ఇందుకోసం ప్రత్యేక రైలులో ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది నేతలు, కార్యకర్తలు ఢిల్లీకి వెళతారు. ఢిల్లీ పర్యటన తర్వాత పాదయాత్ర యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించారు.

# ఏపీ లిక్కర్ స్కాంలో సంచలనం

**మొదటిపేజీ తరువాయి –** మద్యం కుంభకోణంలో దాదాపు రూ.3,500 కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్టు సిట్ ప్రాథమికంగా గుర్తించింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ముఖ్య నేతల పాత్రపై కూడా సిట్‌కు కీలక సమాచారం లభ్యమైనట్టు తెలుస్తోంది. పూర్తి ఆధారాలతో త్వరలో కొందరు పెద్దతలకాయల పాత్ర కూడా బయటపడే అవకాశముందని సమాచారం. వైఎస్సార్సీపీ హయాంలో మద్యం మాటున పోగేసిన నోట్ల కట్టల డంప్‌లు వెలుగులోకి వస్తున్నాయి. ముడుపుల సొత్తును దాచేందుకే అప్పట్లో మద్యం సిండికేట్లు దాదాపు ఏడు డెన్‌లు సృష్టించుకున్నారు! అందులో హైదరాబాద్ కేంద్రంగానే ఎక్కువ డెన్‌లు ఉన్నాయి.అట్టపెట్టెల్లో నోట్ల కట్టలు : మద్యం డిస్టిలరీలు, సరఫరాదారుల నుంచి రాజ్‌కెసిరెడ్డి బృందం సేకరించిన నోట్ల కట్టలను అట్టపెట్టెల్లో పేర్చి వాటిని ఆయా డెన్‌లలో దాచేవారు. బంజారాహిల్స్‌లోని నిర్మితీస్ ల్యాండ్ మార్క్ అపార్ట్‌మెంట్, జూబ్లీహిల్స్‌లోని సాయిశ్రీనివాసం అపార్ట్‌మెంట్, ఉమాస్ హిల్ క్రిస్ట్ అపార్ట్‌మెంట్, హైదర్‌గూడలో పడాల్స్ హౌస్, నార్సింగిలోని అర్బన్ వన్ అపార్ట్‌మెంట్, నానక్‌రామ్‌గూడలో స్కేర్ అపార్ట్‌మెంట్‌లలో డెన్‌లు ఏర్పాటు చేసుకున్నట్లు సిట్ గతంలోనే గుర్తించింది. ఈ క్రమంలోనే కెసిరెడ్డి కలెక్షన్ గ్యాంగ్ సభ్యుడైన పురుషోత్తం ఇచ్చిన సమాచారంతో నేడు మరో డెన్ వెలుగులోకి వచ్చింది.అంతిమంగా తాడేపల్లి డెన్?కు : హైదరాబాద్ శివారు కాచారంలోని సులోచన ఫార్మ్ గెస్ట్‌హౌస్‌లో సోదాలు జరిపితే 11 కోట్ల రూపాయల నోట్ల కట్టలు లభ్యమయ్యాయి. నోట్ల కట్టలను ఎప్పటికప్పుడు, ఎక్కడికి కావాలంటే అక్కడికి తరలించేలా అట్టపెట్టెల్లో సర్ది ఉంచారు. ఇలా డెన్‌లలో సర్దిపెట్టిన డబ్బు అట్టపెట్టెలనే అంతిమంగా తాడేపల్లిలోని డెన్‌కు తరలించేవారని అనుమానిస్తున్నారు. వైఎస్సార్సీపీ అధినేత జగన్ నివాసం ఉండే తాడేపల్లి ప్యాలెస్‌కు సమీపంలోని ది ల్యాండ్ మార్క్ అపార్ట్‌మెంట్‌లో చెవిరెడ్డి భాస్కరరెడ్డి, అతని అనుచరులకు ఆ మద్యం ముడుపులు చేరవేసేవారు. అక్కడి నుంచి గతఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులకు ఖర్చుల కింద పంపిణీ చేసినట్లు సిట్ గుర్తించింది.నగదు రూపంలోనే ముడుపులు : మద్యం డిస్టిలరీల యజమానులు, వ్యాపార సంస్థల నుంచి నగదు రూపంలో ముడుపులు స్వీకరించడం, దాచుకోవడం, పంపిణీ కోసమే మద్యం మాఫియా డెన్‌లు ఏర్పాటు చేసుకున్నారు. ముడుపుల మొత్తాన్ని నగదు రూపంలోనే చెల్లించాలని ఆయా సంస్థలకు మద్యం మాఫియా షరతు పెట్టేది. అలాంటి కంపెనీలకే ఎక్కువ సరఫరా ఆర్డర్లు ఇచ్చేవారు. ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషన్ చెల్లింపులు జరపగానే ఆయా సరఫరాల కంపెనీలకు మద్యం మాఫియా తరఫున ప్రకాశ్ అనే వ్యక్తి నుంచి ఫోన్ వెళ్లేంది. ముందుగా మాట్లాడుకున్న ప్రకారం ముడుపుల సొమ్మును నిర్దేశిత ప్రాంతాల్లోని వ్యక్తులకు అప్పగించాలని సూచించేవారు.

# సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు వరుస భేటీలు

**మొదటిపేజీ తరువాయి –** మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశమయ్యారు.రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరిశంకర్ నాగభూషణంలతో సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు.అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కుల ఏర్పాటుకు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సమావేశంలో చంద్రబాబు వివరించారు. తమ సంస్థ నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఏపీని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తామని కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు చెప్పారు.వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్ లేతో చంద్రబాబు చర్చించారు. రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సముఖత వ్యక్తం చేశారు.పరిశ్రమలు, మౌలిక వసతులు,గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్ కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్-ఎస్ఎంబీసీ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్ తో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు.వివిధ ప్రాజెక్టుల్లో అవసరమైన ఆర్థిక భాగస్వామ్యంపై ఎస్ఎంబీసీ ప్రతినిధితో చంద్రబాబు మాట్లాడారు.ఇందులో భాగంగా ఫైనాన్స్, ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉన్నామని చంద్రబాబుకు ఎస్ఎంబీసీ ప్రతినిధి రాజీవ్ కన్నన్ వివరించారు.అలాగే గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై టెమసెక్ హోల్డింగ్స్ ప్రతినిధి దినేశ్ ఖన్నాతో సీఎం చర్చించారు.దాంతో వివిధ రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు తమ కంపెనీ సిద్ధంగా ఉందని దినేశ్ ఖన్నా తెలిపారు.ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని దినేశ్ ఖన్నా హామీ ఇచ్చారు.

# ఏపీలో జీసీసీ ఏర్పాటు చేయండి

**మొదటిపేజీ తరువాయి –** సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. ఇటీవలే ఏఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖలో జీసీసీ ఏర్పాటుకు ఎంఓయూ కుదుర్చుకుందని గుర్తుచేశారు. జీసీసీలకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ విశాఖలో ఉందని, ఏబీమ్ కన్సల్టింగ్ అక్కడ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, వ్యయ ప్రయోజ నాలను పరిగణనలోకి తీసుకొని ఏబీమ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సేవలకు విశాఖను ప్రాంతీయ కేంద్రంగా ఎంపిక చేసుకోవాలని సూచించారు.మంత్రి లోకేశ్ ప్రతిపాదనలకు ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజు సానుకూలంగా స్పందించారు. తమ సంస్థ స్ట్రాటజీ, మేనేజ్‌మెంట్ ఐటీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, క్లౌడ్, సెక్యూరిటీ, అవుట్‌సోర్సింగ్ సేవలను అందిస్తుందని తెలిపారు. సింగపూర్, థాయ్‌లాండ్, ఇండోనేషియా, మలేషియా,వియత్నాంలో తమ సంస్థకు సుమారు 1,200 మంది నిపుణులైన కన్సల్టెంట్‌లు ఉన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, శాప్ ఆధారిత సేవలను అందించడంపై దృష్టి సారిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని టోమోకాజు హామీ ఇచ్చారు.

# ' నిసార్ ' ప్రయోగం విజయవంతం

**మొదటిపేజీ తరువాయి –**

భారత్, అమెరికా కలిసి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ' నిసార్ ' ప్రయోగం విజయవంతంగా పూర్తయింది. ఇవాళ సాయంత్రం 5:40 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. 2,392 కిలోల బరువున్న ' నిసార్ ' శాటిలైట్?ను మోసుకుని ' నిసార్ 16' నింగిలోకి దూసుకువెళ్లింది. ఈ రాకెట్ ' నిసార్ ' ఉపగ్రహాన్ని 98.40 వంపుతో 743 కిలోమీటర్ల సూర్య-సమకాలిక కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.సూర్య-సమకాలిక కక్ష్య అంటే?: SSO అనేది దాదాపు ధ్రువ కక్ష్య. దీనిని హీలియోసింక్రోనస్ ఆర్బిట్ అని కూడా పిలుస్తారు. ఇక్కడ ఒక ఉపగ్రహం ప్రతిరోజూ ఒకే స్థానిక సమయంలో భూమిపై పాయింటవుట్ చేసిన బిందువు మీదుగా వెళుతుంది. ఈ సూర్య-సమకాలిక కక్ష్య ఇమేజింగ్, నిఘా, వాతావరణ ఉపగ్రహాలకు ఉపయోగపడుతుంది.ఇకపోతే ' నిసార్ ' ఉపగ్రహం అంతరిక్షం నుంచి భూమిపై ఒక సెంటీమీటరు కంటే తక్కువ వైశాల్యాన్ని కూడా హైరిజల్యూషన్?లో? చిత్రాలు తీయగలదు. ఇది రోజుకు 14 సార్లు భూమిని చుట్టుముడుతుంది. ఇది భూ ఉపరితంపై ప్రతి కదలిక లేదా మార్పును ప్రతి 12 రోజులకు రెండుసార్లు స్కాన్ చేస్తుంది.మిషన్ ద్వారా భూ ఉపరితల మార్పులకు కారణాలను కనుగొనవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. సంయుక్త భూ పరిశోధన మిషన్ కోసం ఈ " నిసార్ " అంటే NASA-ISRO సింథటిక్ ఎపర్చర్ రాడార్?ను భారత్, అమెరికా కలిసి అభివృద్ధి చేశాయి. ఈ రెండు దేశాల అంతరిక్ష సంస్థలు నాసా, ఇస్రో పేరు కలిసివచ్చేలా ఈ వ్యవస్థకు ఆ పేరు పెట్టారు. ఈ మిషన్ బడ్జెట్ దాదాపు రూ.12,500 కోట్లు కావడం గమనార్హం.శాటిలైట్ ప్రత్యేక ఫీచర్లు: ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి డ్యూయెల్- ఫ్రీక్వెన్సీ రాడార్?తో భూమిని పరిశీలించే ఉపగ్రహం. అంటే ఈ శాటిలైట్ డ్యూయెల్ రాడార్ సిస్టమ్?ను కలిగి ఉంది. దీనిలో NASA L-బ్యాండ్, ISRO S-బ్యాండ్ కలిసి పనిచేసి సమాచారాన్ని అందిస్తాయి.ఈ రెండూ 12 మీటర్ల అన్‌ఫర్లబుల్ మెష్ రిఫ్లెక్టర్ యాంటెన్నాను ఉపయోగిస్తాయి. ఇది మాడిఫై చేసన శాటిలైట్ బస్‌తో ఇంటిగ్రేట్ అయి ఉంటుంది. " నిసార్ " మొదటిసారిగా SweepSAR టెక్నాలజీని ఉపయోగించి 242 కిలోమీటర్ల విస్తీర్ణంలో, అధిక స్పేషియల్ రిజల్యూషన్‌తో భూమిని పరిశీలిస్తుంది.ఇది ఆధునిక రాడార్ ఇమేజింగ్ ద్వారా అంతరిక్షం నుంచి భూ ఉపరితలాన్ని చాలా స్పష్టంగా చూడగలదు. సింపుల్?గా చెప్పాలంటే ఈ శాటిలైట్ ఎక్కడో ఆకాశం నుంచి సెంటీమీటర్ స్థాయిలో భూమిపై కదలికలను పసిగట్టి దానిని 3%ణ% రూపంలో చూపిస్తుంది. ఈ ఉపగ్రహం మొత్తం భూగోళాన్ని స్కాన్ చేసి 12 రోజుల వ్యవధిలో అన్ని వాతావరణ, పగలు రాత్రి డేటాను అందిస్తుంది.ఈ శాటిలైట్ ప్రత్యేకత దాని అధునాతన సాంకేతికత మాత్రమే కాదు. ఇది వ్యవసాయం, వరద ప్రాంతాలు, అటవీ ప్రాంతాలు అలాగే వాతావరణ మార్పుల గురించి చాలా ముఖ్యమైన సమాచారాన్ని అంతరిక్షం నుంచి భూమిపై ఉన్న ప్రజలతో పంచుకుంటుంది. ~టిలైన్? నుంచి పొందిన డేటా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలకు ఫ్రీగా అందుబాటులో ఉంటుంది. దీని ద్వారా లభించిన డేటాను ఎవరూ సులభంగా దొంగిలించలేని విధంగా దాన్ని క్లౌడ్‌లో స్టోర్ చేస్తుంది.దీని లక్ష్యం?: ఈ శాటిలైట్ సూర్య-సమకాలిక కక్ష్య నుంచి అడవులు, మైదానాలు, కొండచరియలు, పంటలు, పర్వతాలు, మంచు ప్రాంతాల ప్రతి కదలిక లేదా మార్పును క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తుంది. తద్వారా ఇది భూమిపై జరిగే మార్పులను గమనించడానికి, విపత్తులను అంచనా వేయడంలో శాస్త్రవేత్తలకు ఉపయోగపడుతుంది. భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు, కొండచరియలు విరిగిపడటం, వరదలు, భూమి కుంగిపోవడం వంటి ప్రకృతి వైపరీత్యాలను పర్యవేక్షించడంలో, అర్థం చేసుకోవడంలో శాస్త్రవేత్తలకు సహాయం చేయడమే ఈ మిషన్ లక్ష్యం.

# రష్యాలో 8.8 తీవ్రతతో భారీ భూకంపం

**మొదటిపేజీ తరువాయి –**

రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పంతో పాటు జపాన్‌కు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అటు అమెరికాలోని హవాయి రాష్ట్రానికి కూడా అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు.ఈ భూకంపం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8:25 గంటల సంయంలో సంభవించిందని జపాన్ వాతావరణ శాఖ తెలిపింది. అయితే ముందు 8.0 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు పేర్కొంది. కానీ 8.8 తీవ్రతో ఈ భూకంపం సంభవించినట్లు అని యూఎస్ జియోలాజికల్ సర్వే(యూఎస్‌జీఎస్) పేర్కొంది. ఇక ఈ భూకంపం కేంద్రాన్ని జపాన్?లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో గుర్తించినట్లు పేర్కొంది. దీని కారణంగా రష్యా, జపాన్ తీర ప్రాంతాల్లో పెద్దఎత్తున సునామీ అలలు రావొచ్చని యూఎస్‌జీఎస్ వెల్లడించింది. అలస్కా అలూటియన్ దీవులలోని కొన్ని ప్రాంతాల్లో సునామీ ప్రభావం ఉంటుందని అలస్కా జాతీయ సునామీ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. కాలిఫోర్నియా, ఒరెగాన్, వాషింగ్టన్, హవాయితో సహా పలు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించింది.కాగా, ఇంతవరకు ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు ఎలాంటి నివేదికలు రాలేదు. అయితే 8.8 తీవ్రతో రావడం వల్ల తీవ్ర నష్టాన్ని కలిగించవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. కానీ, ఈ భూకంపం ప్రభావం పసిఫిక్ మహాసముద్రంలోని తీరప్రాంతాలపై ఉంటుందని అంటున్నారు. భూప్రకంపనల నేపథ్యంలో పెట్రోపావ్లోవ్స్క్-కామ్చాట్కా నగరంలోని భవనాలు కంపించాయని రష్యా మీడియా పేర్కొంది. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీశారు. అందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**అప్రమత్తమైన భారత్ :**

మరోవైపు అమెరికాలోని భారత కాన్సులేట్ జనరల్ అప్రమత్తమైంది. కాలిఫోర్నియా, హవాయితో పాటు అమెరికా పశ్చిమ తీర రాష్ట్రాల్లో నివసిస్తున్న భారత పౌరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సునామీ ముప్పును శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ జనరల్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని పేర్కొంది. 'స్థానిక అధికారులు జారీ చేసే హెచ్చరికలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పాటించాలి. సునామీ హెచ్చరికలు జారీ చేస్తే, వెంటనే ఎత్తైన ప్రాంతాలకు వెళ్లండి. తీర ప్రాంతాలకు దూరంగా ఉండండి. అత్యవసర పరిస్థితికి తగ్గట్టుగా జాగ్రత్తగా ఉండండి. మీ ఎలక్ట్రానిక్ పరికరాలకు ఛార్జ్?లో ఉండేలా చూసుకోండి. సాయం కోసం o1-415-483-6629 హెల్ప్?లైన్ నంబర్?ను సంప్రదించడి' అని ఎక్స్‌లో తెలిపింది.

# కాళేశ్వరం కమిషన్ రిపోర్టుతో అసెంబ్లీలో చర్చ



**మొదటిపేజీ తరువాయి –** ఆగస్టు 1వ తేదీ లేదా 2వ తేదీన తెలంగాణ ప్రభుత్వానికి కాళేశ్వరం రిపోర్ట్ అందజేయనుంది. జస్టిస్ ఘోష్ కమిషన్ గడువును మరో 2, 3 రోజులు రేవంత్ ప్రభుత్వం పెంచే అవకాశాలు ఉన్నాయి. కమిషన్ రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌లో ఏయే అంశాలు చేర్చారనే అంశం ఉత్కంఠగా మారింది.కాగా, గత కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరంలో భారీగా అవినీతికి పాల్పడిందనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సుప్రీమ్ కోర్టు మాజీ జడ్జి పినాకి చంద్ర ఘోష్ కమిషన్‌ను 2024లో రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జస్టిస్ ఘోష్ కమిషన్‌తో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను, పలువురు కీలక అధికారులను ఈ కమిషన్ విచారణ జరిపింది. ఈ కమిషన్ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్, ఈ ప్రాజెక్ట్‌లో పనిచేసిన అధికారులని క్డూడా విచారించింది. కమిషన్‌కు వారు ఇచ్చిన సమాచారం కూడా కీలకంగా మారింది. అయితే దీనికి తోడు కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో పనిచేసిన పలువురు అధికారుల నివాసాల్లోనూ ఏసీబీ సోదాలు జరిగిన విషయం తెలిసిందే. ఈ తనిఖీల్లో పలు కీలక డాంక్యుమెట్లని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి సమర్పించారు. అయితే రేపటి(గురువారం)తో జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణ పూర్తికానుంది. ఈ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

# జీఎస్ఎల్వీ - ఎఫ్ 16 విజయవంతం ఇస్రోకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



ఇస్రో శాస్త్రవేత్తలకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి నిసార్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టిన జీఎస్ఎల్వీ - ఎఫ్ 16 ప్రయోగం విజయవంతమైన సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ విజయం భారత అంతరిక్ష పరిశోధన ప్రయాణంలో కీలకమైన మైలురాయిగా నిలిచిపోతుందని సీఎం అన్నారు. అమెరికాకు చెందిన నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ సహకారంతో చేపట్టిన ఈ మిషన్ విజయం అంతరిక్ష పరిశోధన చరిత్రలో మహత్తరమైన ఘట్టమని వ్యాఖ్యానించారు."ఇస్రో, నాసా సంయుక్తంగా చేపట్టిన ఎర్త్ అబ్జర్వేషన్ మిషన్ - నాసా-ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్ ఉపగ్రహాన్ని మోసుకెళ్ళిన జీఎస్ఎల్వీ - ఎఫ్ 16 ప్రయోగం చరిత్రాత్మక పురోగతికి నిదర్శనం" అని పేర్కొన్నారు. నిసార్ ఎర్త్ అబ్జర్వేషన్ మిషన్ అంతర్జాతీయ శాస్త్రీయ సహకారంలో ముందడుగు అని, ఇందులో భారతీయ శాస్త్రవేత్తల పనితీరు గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ




**భైంసా:,జూలై 30:తెలంగాణ సేన న్యూస్. :** భైంసా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యు. కాశీనాథ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా రోగులకు, గర్భిణులకు పండ్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ ముత్యం రెడ్డి,శేష రావు,మోహన్ రావు పటేల్,ముధోల్ వైద్యులు డాక్టర్ చాతరాజు దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టాలని వినతి




**ముధోల్:30జూలై(తెలంగాణ సేన న్యూస్.)** హైదరాబాద్లోని బంజారాహిల్స్ లో పెద్దమ్మ తల్లి ఆలయాన్ని పున నిర్మించాలని ముధోల్ ఉత్సవ కమిటీ, హిందు వాహిని సభ్యులు అన్నా రు.బుధవారం మండల కేంద్రంలోని తహసి ల్దార్ కార్యా లయంలో డిప్యూటీ తహసిల్దార్ తెలంగ్ రావుకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరబాద్ పట్టణంలోని బంజారా హిల్స్ లోపెద్దమ్మ తల్లి ఆలయాన్ని హైడ్రా అధి కారులు అక్రమంగా కూల్చివేయడంతో హిందూ మనోభావాలు దెబ్బ తిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా ఆలయాన్ని కూల్చి వేయడంతో యావత్ తెలంగాణ హిందూ సమాజం తీవ్రంగా ఖండిం చిందన్నారు. కూల్చి వేసిన పెద్దమ్మతల్లి ఆలయాన్ని 1000 గజాల స్థలంలో గుడిని పున నిర్మాణం చేపట్టాలని వినతిప త్రంలో కోరారు. అదే విధంగా కారకులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డి మాండ్ చేశారు. సమస్యను పరిష్కరించని యెడల ఎత్తున ఉద్యమి స్తామని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు రోళ్ళ రమే ష్, ఉత్సవ కమిటీ సభ్యులు ధర్మపూరి సుదర్శన్,బోయిడి అనిల్, తాటివార్ రమేష్,కోరి పో తన్న, జీవన్,ధర్మపురి శ్రీనివాస్, సప్ప టోళ్ల పోతన్న,సతీష్, దేవోజీ భూమేష్, జంబుల సాయిప్రసాద్,బత్తినోళ్ళ సాయి, రాంకీ, సాయి,లవన్ తో పాటు తదితరులున్నారు

## వానరానికి అంత్యక్రియలు



**ముధోల్:30జూలై(తెలంగాణ సేన న్యూస్) :** మండల కేంద్రమైన ముధోల్ లోని కాల్వ గల్లీలో కుక్కల దా డిలో వానరం మృతి చెందిం ది. దీంతో బుధవారం హిందు వాహిని కార్యకర్తలు, కాలనీవా సులు భక్తిశ్రద్ధలతో హిందూ సాంప్రదాయబద్ధంగా వానరాని కి ప్రత్యేక పూజలను చేసి మొ క్కులను తీర్చుకున్నారు. అనంతరం స్థానిక బైపాస్ రోడ్డు హనుమాన్ మందిరం ప్రక్కన అం త్య క్రియలను నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నా రు.ఈ కా ర్యక్రమంలో బిజెపి మాజీ ఎంపీటీసీ దేవోజి భూ మేష్, హిందూవాహిని కార్యక ర్తలు రాకేష్,గణేష్, శంక ర్, గో సుల రాజు,సారథిపోశెట్టి,పా టు తదితరులు పా ల్గొన్నారు

## నూతనరేషన్ కార్డుల పంపిణీ



**ముధోల్:30జూలై(తెలంగాణ సేన న్యూస్)** : ముధోల్:మండలంలోని విట్టోలి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్య దర్శి అనూష, నాయకులు ల బ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరి కి రేషన్ కార్డులను అందజేయ డం జరుగుతుందన్నారు. రా ష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యా న్ని పేదలకు అందజేసేందుకు చర్యలు తీసుకుంటుందని పే ర్కొన్నారు.గ్రామంలో రేషన్ కార్డులో పేర్లు వచ్చిన వారు గ్రామపంచాయతీ వచ్చి కా ర్యాలయంలో తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రే షన్ డీలర్ మల్లేష్, నాయకు లు కాలేవార్ దిగంబర్ తో పాటు గ్రామస్తులు ఉన్నారు

## ఆశ్రిత సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**కంటోన్మెంట్, జూలై 30 :** ఆశ్రిత రెయిన్ బో కమ్యూనిటీ కేర్, కిమ్స్ ఫౌండేషన్, జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంటో న్మెంట్ లోని మడ్ ఫోర్ట్ ఉత్తరయ్య గుడిసెల్లో ఆశ్రిత రెయిన్ బో కమ్యూనిటీ కేర్ అండ్ లర్నింగ్ సెంటర్ లో జరిగిన శిబిరంలో కిమ్స్ ఆస్పత్రి డాక్టర్ లు 240 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ఎం. శ్రీనివాస్ ఒంటినొప్పులు ఉన్నవారికి ఎక్సర్ సైజ్ లను చూపించారు. ఈ శిబిరంలో బస్తీ వ్యవస్థాపకుడు లింగాని ఉత్తరయ్య, ఆశ్రిత సంస్థ శివమ్మ, నగ్మా, శారద, అనిత, జనహిత క్యాంపు కో ఆర్డినేటర్ బి. నర్సింగ్ రావు, కిమ్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ విక్రమ్ పాల్గొన్నారు.

## తాసిల్దార్ ను సత్కరించిన ఎంఐఎం ఎర్రోళ్ల నాగేష్.



**తెలంగాణ సేన న్యూస్** : నేడు ఖైరతాబాద్ మండలం ,సోమాజిగూడ డివిజన్ ఎంఐఎం సీనియర్ నాయకుడు ఎర్ర నగేశ్ నూతన తాసిల్దార్ ప్రేమ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేయడం జరిగింది.

## ఎస్సీ హాస్టల్ వార్డెన్ ని సస్పెండ్ చేయాలి

### టీవీ వైయస్ రాష్ట్ర అధ్యక్షుడు కర్ర శ్రీధర్ రెడ్డి



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూలై 30:** హుజురాబాద్ లొ ని ఎస్సి హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేయాలని శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ హాస్టల్ కు సరిగ్గా రాకుండా ఇష్టం ను సారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అందులో ఉండే విద్యార్థులకు రక్షణ లేకపోవడం వల్ల విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని అన్నారు. ఈ విషయంపై సోమవారం నాడు ప్రజావాణిలో జిల్లా ఎస్సీ అధికారి గారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది అని అన్నారు. ఇంతవరకు ఏం చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. పూర్వపు విద్యార్థి వచ్చి మత్తు పదార్థాలు సేవిస్తున్నారని చెప్పి వార్డెన్ తప్పించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బయట వ్యక్తులు లోపలికి ఏ విధంగా వచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.దీనికి నిదర్శనం అందుబాటులో వార్డెన్,వాచ్మెన్ లేకపోవడం వల్లనే ఇలా జరిగిందని అతను అన్నారు.హాస్టల్లో సంరక్షకులు లేకపోతే ఒకవేళ బయట వ్యక్తులు వచ్చి విద్యార్థులను ఏమైనా హాని చేస్తే దానికి ఎవరు బాధ్యత వహిస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గురుకుల లో జరిగిన దానిపై కూడా పూర్తిస్థాయిలో విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు

# గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి విడతలు గా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం !



**కొత్తగూడ తెలంగాణ సేన. :** ప్రతి నిరుపేద వారికి సొంత ఇంటి కల నెరవేర్చుట కోసం మన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి.. డిప్యూటీ సీఎం & ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క గృహ నిర్మాణ %డ% రెవెన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ అనసూయ సీతక్క.. మరియు కేబినెట్ మంత్రి వర్యుల ప్రభుత్వ ఆదేశాల మేరకు ములుగు నియోజకవర్గ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం రేనియా తండాలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు వారి సొంత ఇంటి స్థలంలో నేడు ముగ్గులు పోసి శ్రీకారం చుట్టారు లబ్ధిదారులు మాట్లాడుతూ... కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ రాజ్యం ! ఇందిరమ్మ అంటేనే ఇందిరమ్మ ఇల్లు ఆనాడు బడుగు బలహీన అణగారిన వర్గాలకు నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం భూ పంపిణీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేయగా అనేక సంక్షేమ పథకాలు నిస్వార్థంగా ప్రజలకు చేరాయి నేడు మన రేవంత్ అన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారంేసకాలంలో నిరుపేదలకు ఐదు లక్షల రూపాయల గల ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందజేసి గూడు లేని నిరుపేద కుటుంబాలకు గూడు కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ మంత్రులకు నియోజకవర్గ ఎమ్మెల్యే %డ% మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు ఎలాంటి పైరవీలు లేకుండా అధికారులచే నేరుగా లబ్ధిదారులను గుర్తించి ఇది ప్రజా ప్రభుత్వం అని నిరూపించింది గత బిఆర్ఎస్ పది ఏండ్ల పరిపాలనలో ఏ ఒక్కరికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇచ్చిన దాఖలు లేవు సమయాన్ని కాలయాపన చేసి నిధులతో కూడిన రాష్ట్రాన్ని సంక్షేమ పథకాల పేరుతో నిధులను దుర్వినియోగం చేసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఆర్థికపరమైన కష్టాలు ఉన్నప్పటికీ ఒక ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలను ఎన్నుకొని నిస్వార్థంగా నిధులను పూర్తిస్థాయిలో ప్రజా సంక్షేమ కోసం ప్రజల శ్రేయస్సు కోసం పరిపాలన విధానాన్ని చూస్తుంటే వారికి సెల్యూట్ చేయక తప్పదు.. కాంగ్రెస్ పెట్టిన సంక్షేమ పథకాలు మాత్రమే ప్రజలకు ఉపయోగపడుతున్నాయి. మాకు ఈ నీడని కల్పించిన కాంగ్రెస్ పార్టీ మండల కమిటీకి గ్రామ కమిటీకి అధికారులకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

# మీనాక్షి పాదయాత్ర... కాంగ్రెస్ కు అగ్నిపరీక్ష!?



**నిర్మల్:జూలై 30:తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా, అంతర్గత కుమ్ములాటలు, వ్యూహాత్మక లోపాలతో సతమతమవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం నడుస్తున్నప్పటికీ, పార్టీలో స్పష్టమైన సమన్వయ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన మీనాక్షి నటరాజన్ చేపట్టిన పాదయాత్రపైనే తీవ్ర విమర్శనాస్త్రాలు దూసుకువచ్చాయి. రాష్ట్రంలో ఇప్పటికే బలమైన, చరిష్మా ఉన్న నాయకులు, ముఖ్యమంత్రే స్వయంగా సుదీర్ఘ పాదయాత్రల ద్వారా ప్రజలకు దగ్గరైన వ్యక్తి ఉండగా, ఒక ఇన్‌ఛార్జ్ స్థాయి వ్యక్తి పాదయాత్ర చేయాల్సిన అవసరం ఏంటనే ప్రశ్న తీవ్ర గందరగోళానికి దారితీస్తోంది. ఇది కేవలం పాదయాత్ర మాత్రమే కాకుండా, పార్టీలో అంతర్గతంగా నెలకొన్న సమస్యలకు, ముఖ్యంగా అధికార పోరుకు అద్దం పడుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి అడుగడుగునా అడ్డంకిగా మారి, మంత్రుల మధ్య తలెత్తిన వర్గ విభేదాలతో కలిసి కాంగ్రెస్ భవిష్యత్తుపై తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తోంది. అధికారంలో ఉన్నప్పటికీ, పార్టీ నాయకుల మధ్య ఐక్యత లేకపోవడం, ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహరించడం ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తోంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, భవిష్యత్తులో జరిగే సాధారణ ఎన్నికల్లోనూ పార్టీ భారీ మూల్యం చెల్లించుకునే ప్రమాదం లేకపోలేదు.

**పాదయాత్ర ఆంతర్యంపై అనుమానాలు... సమాంతర నాయకత్వ సూచన?**

తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ పాదయాత్ర చేపట్టడం పార్టీలోనూ, బయటా పెద్ద చర్చనీయాంశమైంది. సాధారణంగా, ఇన్‌ఛార్జ్‌లు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, నాయకుల మధ్య సమన్వయం తీసుకురావడం, అధిష్టానానికి నివేదికలు సమర్పించడం వంటి పనులపై దృష్టి పెడతారు. కానీ, ఆమె పాదయాత్ర చేయడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంటి చరిష్మా ఉన్న నాయకుడు, అలాగే 'పీపుల్స్ మార్చ్' వంటి పాదయాత్రల ద్వారానే ప్రజలకు దగ్గరైన వ్యక్తి ఉండగా, ఇన్‌ఛార్జ్ స్థాయి నాయకురాలు పాదయాత్ర చేయాల్సిన అవసరం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొందరు విశ్లేషకులు దీనిని ముఖ్యమంత్రి అధికారాలను తగ్గించే ప్రయత్నంగానో, లేదంటే పార్టీలో సమాంతర నాయకత్వాన్ని ప్రోత్సహించే చర్యగానో భావిస్తున్నారు. ఇది పార్టీలో కొత్త అధికార కేంద్రాలను సృష్టించే ప్రయత్నంగా కూడా చూడబడుతోంది.

సినీ నటి, మాజీ ఎంపీ విజయశాంతి వంటి చరిష్మా గల నాయకురాలు పార్టీలో ఉండగా, బయటి నుంచి వచ్చిన ఇన్‌ఛార్జ్ రాష్ట్ర రాజకీయాల్లో నేరుగా జోక్యం చేసుకోవడంపై పార్టీలోని సీనియర్ నాయకుల్లోనే తీవ్ర అసంతృప్తి నెలకొంది. తమను కాదని, మరొకరు పాదయాత్ర చేయడం పట్ల వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాదయాత్రపై ప్రతిపక్షాలు సైతం విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి సరైన నాయకత్వం లేదని, ఇన్‌ఛార్జ్‌లు కూడా ప్రజాక్షేత్రంలోకి దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేస్తున్నాయి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయకుండా, కేవలం పాదయాత్రలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదని సీనియర్ నాయకులే అభిప్రాయపడుతున్నారు. ఇది కేవలం పబ్లిసిటీ స్టంట్‌గానో, అంతర్గత అధికార పోరాటంలో భాగంగానో జరుగుతుందా అనే అనుమానాలు బలంగా వ్యక్తమవుతున్నాయి.

**డీసీసీల నిర్వీర్యం, మంత్రుల విభేదాలు జిల్లాల్లో పార్టీ పట్టు కోల్పోతుందా?**

కాంగ్రెస్ పార్టీలో పీసీసీ, సీనియర్ నాయకుల మధ్య తగిన సమన్వయం లేకపోవడం జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. జిల్లా కాంగ్రెస్ కమిటీలు (డీసీసీలు) చాలాచోట్ల బలహీనపడ్డాయి. డీసీసీ అధ్యక్షులు, ఇతర సీనియర్ నాయకుల మధ్య సమన్వయం లోపించడం వల్ల పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి సమర్థవంతంగా వెళ్లడం లేదు. కొన్ని జిల్లాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, వారి మధ్యనే పొసగకపోవడం, వర్గ విభేదాలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి. ఇది పార్టీ శ్రేణుల్లోనే నిరాశకు దారి తీసి, జిల్లాల్లో పార్టీ పట్టును కోల్పోతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

అదే సమయంలో, పార్టీలో మంత్రుల మధ్య సమన్వయం లోపించిందనే ఆరోపణలు తీవ్రమయ్యాయి. ముఖ్యంగా సీనియర్ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మధ్య జరుగుతున్న వర్గ విభేదాలు పార్టీకి కొత్త తలనొప్పిగా మారాయి. ఇద్దరు కీలక మంత్రులు బహిరంగంగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుండటం పార్టీ ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీని గాడిన పెట్టాల్సిన బాధ్యతను పక్కనపెట్టి, అంతర్గత కుమ్ములాటలకు పాల్పడటం వల్ల పార్టీ క్రమశిక్షణ పూర్తిగా లోపిస్తోందని విశ్లేషకులు అంటున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీలో మరోసారి 'భూకంపానికి' దారి తీస్తుందా అనే భయం పార్టీ శ్రేణుల్లో నెలకొంది.

అధికారంలో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులు ప్రతిపక్షాలకు, ముఖ్యంగా బీజేపీ ఎమ్మెల్యేలకు ధీటుగా నిలబడలేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని జిల్లాల్లో బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న చోట, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులు వారికి కౌంటర్లు ఇవ్వలేకపోవడం పార్టీ శ్రేణుల్లో నిరాశను కలిగిస్తోంది. ఇది బీజేపీకి మరింత బలం చేకూర్చి, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి ముప్పు తెచ్చే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారంలో ఉండి కూడా ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టలేకపోవడం నాయకత్వ లోపానికి నిదర్శనంగా మారింది.

వరంగల్, మంచిర్యాల్, ఆదిలాబాద్, నిర్మల్ వంటి జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరాటాలు తీవ్రమయ్యాయి. ముఖ్యమంత్రులుగా లేదా మంత్రులుగా ఉన్న నేతల మధ్యనే గ్రూపులు పెరుగుతున్నాయి. ఉదాహరణకు, కొండా సురేఖ విషయంలో, మంచిర్యాలలో ప్రేమ్ సాగర్ రావు విషయంలో ఇప్పటికే అధికార పార్టీ నాయకుల నుంచి విమర్శలు ఎదురవుతున్నాయి. అంతేకాకుండా, సొంత పార్టీలోనే వారికి వ్యతిరేకంగా గ్రూపులు ఏర్పడటం పార్టీని మరింత బలహీనపరుస్తోంది. ఈ అంతర్గత విభేదాలు స్థానిక సంస్థల ఎన్నికలపై, భవిష్యత్తులో పార్టీ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

**స్థానిక ఎన్నికల ముందు 'నాటకం' భవిష్యత్తుపై ప్రభావం**

త్వరలో స్థానిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీలోని ఈ అంతర్గత పరిణామాలు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇన్‌ఛార్జ్ నాయకురాలు పాదయాత్రలు చేయడం కేవలం పబ్లిసిటీ స్టంట్‌గానో లేదా అంతర్గత అధికార పోరాటంలో భాగంగానో జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయకపోతే, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజల్లోకి సమర్థవంతంగా చేరవు. ఇది చివరకు పార్టీకి ఓట్లను తీసుకురావడంలో విఫలమవుతుంది.

కాంగ్రెస్ అధిష్టానం ఈ అంతర్గత విభేదాలను, డీసీసీల బలహీనతలను వెంటనే గుర్తించి, వాటిని చక్కదిద్దకపోతే, తెలంగాణలో కాంగ్రెస్ అధికారానికి ప్రమాదం తప్పదని రాజకీయ పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. పార్టీలో క్రమశిక్షణను పునరుద్ధరించి, నాయకులందరూ సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకోవడం తక్షణావసరం. లేదంటే, ఇది రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపి, పార్టీకి మైనస్‌గా మారే ప్రమాదం ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ భవిష్యత్ ఈ అంతర్గత కుమ్ములాటలను ఎంత సమర్థంగా ఎదుర్కొంటుందనే దానిపైనే ఆధారపడి ఉంది.



వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863

# కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్యానికి పెద్దపీట -వోడితల ప్రణవ్

- హుజురాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించిన వోడితల ప్రణవ్

- వైద్య సదుపాయాలపై ఆరా ఆసుపత్రి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నాం.







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిది జూలై 30 :** హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని,ఇప్పటికే ఎస్డిఎఫ్ ఫండ్ ద్వారా హుజురాబాద్,జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి చెరొక 15లక్షల రూపాయల చొప్పున 30 లక్షలు కేటాయించామని,అవి పనులు పూర్తి అయ్యాయని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రినీ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శానిటేషన్,మెయింటినేన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,100 డెలివరీలు ఈ మధ్య కాలంలో జరిగాయని,రోగులకు మరింత భరోసా ఇచ్చేలా సేవలు అందించాలని డాక్టర్లను కోరారు.హాస్పిటల్ అభివృద్ధికి వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి మరిన్ని నిధులు తీసుకొస్తామని అన్నారు.గతంలో ఉన్నదానికంటే ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కారం చూపిస్తున్నామని,డాక్టర్ల కొరత లేకుండా చూసుకుంటామని దీనిపై కలెక్టర్,డి.ఎం.హెచ్.వో తో మాట్లాడామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెండెంట్ నారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


# చలో హైదరాబాద్ హలో చేయూత

## పింఛన్ లబ్ధిదారుల మహా గర్జన



**నర్సంపేట తెలంగాణ సేన :** స్థానిక నర్సంపేట పట్టణము యందు ఈరోజు 30 జూలై బుధవారం రోజున పింఛన్ల లబ్ధిదారుల అంశం పై దివ్యాంగుల హక్కుల ఉద్యమ సంఘం రాష్ట్ర నాయకులు జనగాం లక్ష్మణ్ నేత మాట్లాడుతూ ఆగస్టు13న ఎల్బీ స్టేడియంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ మరియు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్ద రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జరుగు పింఛను లబ్ధిదారులు దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు మరియు అన్ని రకాల పింఛన్ లబ్ది దారులు ఉప్పెన వలె తండాల గ్రామాల వారిగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో తరలి రావాలని చలో హైదరాబాద్ హలో చేయూత గర్జన సభ విజయవంతం చేయాలి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల ముందు ప్రతి బహిరంగ సభలో బహిరంగంగా పింఛను పెంచి ఇస్తామని మాట ఇచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం మాటకు కట్టుబడి ఉండి వెంటనే పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తు లేని పక్షంలో స్థానిక ఎలక్షన్లలో పింఛనుదారుల చేతిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓటమి తప్పదు ప్రతి ఇంట్లో పింఛన్దారులు ఉంటారు. కాబట్టి ప్రభుత్వం గెలవాలన్న, ఓడాలన్న పింఛన్దారుల చేతుల్లోనే ఉంటదని గమనించి ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్లు వెంటనే పెంచి ఇవ్వాలని లేని పక్షంలో ఓటుతో బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మరియు పింఛన్లు పెంచి ఇచ్చే అంత వరకు ఉద్యమాలు చేస్తూనే ఉంటాం అని హెచ్చరించారు.

# రోజూ 3 అంజీర్ పండ్లను నానబెట్టి తింటే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇవే..!





ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉన్నవారు ఆరోగ్యకరమైన ఆహారాలను తినేందుకు ఆలోచిస్తుంటారు. ఎలాంటి ఆహారాలను తినాలని అన్వేషిస్తుంటారు. అయితే అలాంటి వారికి అంజీర్ ఎంతగానో మేలు చేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. అంజీర్ పండ్లు మనకు రెండు రకాలుగా మార్కెట్‌లో లభిస్తాయి. సాధారణ పండ్లతోపాటు ఇవి డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ అందుబాటులో ఉంటాయి. అంజీర్ పండ్లు మనకు కేవలం సీజన్‌లోనే లభిస్తాయి. కానీ డ్రై ఫ్రూట్స్ మాత్రం ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయి. కనుక డ్రై ఫ్రూట్స్‌ను తినవచ్చని వైద్యులు చెబుతున్నారు. అంజీర్ పండ్లను తినడం వల్ల అనేక పోషకాలు లభించడంతోపాటు వ్యాధులు నయమవుతాయని చెబుతున్నారు. అయితే అంజీర్ పండ్లను నేరుగా తినలేరు. కనుక నీటిలో నానబెట్టి తినాలి. రాత్రి పూట 3 అంజీర్ పండ్లను నీటిలో నానబెట్టి వాటిని మరుసటి రోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా తింటే ఎంతో మేలు జరుగుతుంది.

### జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..

అంజీర్ పండ్లలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే మలబద్దకం అన్న మాటే ఉండదు. ఈ పండ్లు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. అంటే ఈ పండ్లను తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. అంజీర్ పండ్లను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పండ్లలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లతోపాటు పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను ఉదయం తింటే శరీరానికి రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. రోజంతా శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట తగ్గుతాయి. ఎంత పనిచేసినా అలసిపోరు. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా మారుతారు. బద్దకం పోతుంది.

### ఎముకల పటిష్టతకు..

అంజీర్ పండ్లలో క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచి ఎముకలు పటిష్టంగా మారేలా చేస్తాయి. అంజీర్ పండ్లను నానబెట్టడం వల్ల ఈ పోషకాల శాతం మరింత పెరుగుతుంది. ఈ పండ్లను తింటే ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా మెనోపాజ్ దాటిన మహిళలకు ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. వెన్నెముక సమస్యలు రాకుండా ఉంటాయి. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటిని తింటే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. బీపీ తగ్గుతుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. రక్త నాళాలు సైతం ఆరోగ్యంగా ఉంటాయి.

### బరువు తగ్గేందుకు..

అంజీర్ పండ్లను తినడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే బరువు తగ్గడం చాలా తేలికవుతుంది. అంజీర్ పండ్లు తియ్యగా ఉన్నప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల షుగర్ లెవల్స్ పెరగవు. కనుక షుగర్ ఉన్నవారు సైతం ఈ పండ్లను నిర్భయంగా తినవచ్చు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. అంజీర్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులు తగ్గిపోతాయి. ఫలితంగా క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. ఇలా రోజూ రాత్రి 3 అంజీర్ పండ్లను నీటిలో నానబెట్టి వాటిని మరుసటి రోజు ఉదయం తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.

# పని గంటల పెంపుకు వ్యతిరేకంగా నేడు జిల్లా కేంద్రం లో ధర్నా కార్మికులు తరలి రావాలి



**మహబూబాబాద్ జిల్లా తెలంగాణ సేన జూలై 30 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని పెంపుకు వ్యతిరేకంగా నేడు జిల్లా కేంద్రం లో ప్రదర్శన, ధర్నాను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియ ుసిఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్ళ కంతి సూర్యంలు అన్నారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్ లోని మున్సిపాలిటీ కార్మికులతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 282 జీవోను విడుదల చేస్తూ రాష్ట్రంలోని 60 లక్షల మంది కార్మికులను పారిశ్రామిక పెట్టుబడిదారీ వర్గం దోచుకోవటానికి పని గంటలు పెంచారని అన్నారు. 8గంటల పని నుండి నేడు 10 గంటల వరకు ఎవరికి మేలు చేస్తుందని అన్నారు. 8 గంటల పని అమలు కోసం దేశవ్యాప్తంగా ఎన్నో కార్మిక వర్గ పోరాటాలు జరిగాయని ఎంతోమంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల అమలులో భాగంగా ప్రజా పరిపాలన అంటూనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక వర్గంపై భారాన్ని మోపటం తలలోని ద్వంద అవకాశవాద వైఖరిని తెలియజేస్తుందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముందు జరిగే ధర్నాలో భాగంగా నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కార్మిక ప్రదర్శన ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ధర్నాలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన తెలియజేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వీరన్న, వెంకన్న, లక్ష్మి వీరమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం





**నర్సంపేట తెలంగాణ సేన :** ఈరోజు నర్సంపేట పట్టణం లోని విజ్ డమ్ పాఠశాల లో "స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్" ఆధ్వర్యంలో "ఎఫ్.ఎం.ఎం. సోషల్ సర్వీస్ సొసైటీ" సహకారం తో "ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం, జూలై-30" సందర్భంగా బాలబాలికలకు అక్రమ రవాణా పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు "బెజ్జంకి ప్రభాకర్" బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుచు మానవ, బాలల అక్రమ రవాణా ను అరికట్టడానికి సమాజం లోని ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యత తో కృషి చేయాలని పిలుపు నిచ్చారు. మానవ అక్రమ రవాణా చేయడం ఘోరమైన నేరం. వ్యాపారం లో కొనే వారు అమ్మే వారు, వస్తువులు ఉన్నట్లు గానే మానవ అక్రమ రవాణా లో మనుషులే వస్తువులు గా అమ్మకం చెంది మోసపోతున్నారు. ఈ అక్రమ రవాణా కు ఎక్కువ గా మహిళలు, ఆడపిల్లలు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల నిరంతరం అప్రమత్తం ఉండి వారి ప్రవర్తన పట్ల ఏ మాత్రం అనుమానం కలిగినా వెంటనే మహిళలు అయితే "పోలీస్ -100", ఆడపిల్లలు అయితే "చైల్డ్ హెల్ప్ లైన్ -1098" టోల్ ఫ్రీ నెంబర్ లకు సమాచారం అందించి రక్షణ పొందవచ్చునని తెలియజేశారు. బెదిరించడం, బలవంతం చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మోసం చేయడం, అపహరించడం, అక్రమ రవాణా కు ప్రేరేపించడం చట్ట ప్రకారం నేరం. అక్రమ రవాణా లో పాల్గొనే వ్యక్తులు చట్టప్రకారం జీవితకాల జైలు శిక్ష కు అర్హులు. అక్రమ రవాణా ను అరికట్టడానికి అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం బాలబాలికల చే అక్రమ రవాణా నష్టాలు, జాగ్రత్త లకు సంబంధించిన "కరపత్రాలు, వాల్ పోస్టర్లు" ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్, పాఠశాల డైరెక్టర్ జావీద్, అకడామిక్ అడ్వైసర్ నాజీయా, ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది రవీందర్ తదితరులు మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

# ఆముదంతో ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..? ఇన్ని రోజులూ చెప్పలేదే..!



పూర్వకాలంలో మన పెద్దలు ఆముదాన్ని ఎక్కువగా ఉపయోగించేవారు. ఆముదంలో అనేక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. మన పెద్దలు ఆముదాన్ని వాడేవారు కనుక వారు ఆరోగ్యంగా ఉండేవారు. ఆముదాన్ని పలు ఆయుర్వేద ఔషధాల తయారీలోనూ ఉపయోగిస్తారు. అయితే ఆముదాన్ని రోజూ 1 టీస్పూన్ మోతాదులో రాత్రి పూట తీసుకోవాలి. దీంతో అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఆముదాన్ని తాగడం వల్ల పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు. ఆముదం తాగితే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. మరుసటి రోజు సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకానికి ఆముదం చక్కని ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. ముఖ్యంగా పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. జీర్ణ సమస్యలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

నొప్పులు, వాపులకు..

ఆముదంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. దీన్ని కాస్త వేడి చేసి రాయడం వల్ల వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్, కండరాల నొప్పులు, స్త్రీలకు వచ్చే రుతు సమయ నొప్పులను తగ్గించడంలో ఆముదం చక్కగా పనిచేస్తుంది. దీన్ని కాస్త వేడి చేసి రాస్తే చాలు ఆయా సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆముదంలో ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఆముదం చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. చర్మానికి కావల్సిన తేమను సహజసిద్ధంగా అందిస్తుంది. దీని వల్ల పొడి చర్మం ఉన్నవారికి మేలు జరుగుతుంది. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా కనిపిస్తుంది. యవ్వనంగా ఉంటారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు సైతం తగ్గిపోతాయి. పగిలిన చర్మం లేదా పెదవులపై రాస్తుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.


శిరోజాల సంరక్షణకు..

ఆముదం జుట్టుకు కూడా సంరక్షణను అందిస్తుంది. ఆముదాన్ని తరచూ జుట్టుకు బాగా పట్టించి కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా చేస్తుంటే శిరోజాలు రాలిపోవడం తగ్గుతుంది. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా ఆరోగ్యంగా ఉంటుంది. శిరోజాలు నల్లగా మారుతాయి. ప్రకాశిస్తాయి. గాయాలు, పుండ్లను మానేలా చేయడంలోనూ ఆముదం పనిచేస్తుంది. ఆముదంలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక దీన్ని రాస్తుంటే చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. చర్మంపై వచ్చే వాపులు తగ్గిపోతాయి. ఆముదంలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఆముదాన్ని నోట్లో పోసుకుని పుక్కిలించి ఉమ్మేయాలి. దీన్ని ఆయిల్ పుల్లింగ్ అంటారు. ఇలా చేస్తుంటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.

ఎంత మోతాదులో తాగాలి..?

12 ఏళ్ల కన్నా ఎక్కువ వయస్సు ఉన్నవారు ఆముదాన్ని రోజుకు 15 ఎంఎల్ మోతాదులోనే తాగాలి. లేదా 1 టేబుల్ స్పూన్ వరకు తాగవచ్చు. పిల్లలకు పావు టీస్పూన్ మోతాదులో ఆముదాన్ని తాగించవచ్చు. దీని వాసన కారణంగా కొందరికి పొట్టలో తిప్పినట్లు అనిపిస్తుంది. వికారంగా, వాంతికి వచ్చినట్లు ఉంటుంది. అలాంటి వారు ఆముదాన్ని ఏదైనా జ్యూస్‌లో కలిపి తీసుకోవచ్చు. ఆముదాన్ని మోతాదుకు మించి తాగితే విరేచనాలు అయ్యే ప్రమాదం ఉంటుంది. మలబద్దకం సమస్య ఉన్నవారు సమస్య తగ్గే వరకు మాత్రమే ఆముదాన్ని ఉపయోగించాలి. సమస్య మరీ ఎక్కువగా ఉంటే వైద్యులను సంప్రదించడం మంచిది. ఆయుర్వేద వైద్యుల పర్యవేక్షణలో ఆముదాన్ని తాగాల్సి ఉంటుంది. దీంతో మరింత మంచి ఫలితాన్ని రాబట్టవచ్చు.

# రాత్రి పూట యాలకుల పాలను తాగితే ఎన్నో లాభాలు.. కచ్చితంగా రోజూ తాగండి..!



యాలకులు మన వంట ఇంట్లో సుగంధ ద్రవ్యాలుగా ఎప్పటి నుంచో ఉన్నాయి. మసాలా వంటకాల్లో యాలకులను ఎక్కువగా వేస్తుంటారు. చికెన్, మటన్ తోపాటు శాకాహార మసాలా వంటకాలు, స్వీట్లలో యాలకులను ఉపయోగిస్తారు. దీంతో వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే యాలకులను రాత్రి పూట పాలలో మరిగించి ఆ పాలను తాగాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. యాలకుల పాలను రోజూ తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. యాలకుల పాలను తాగడం వల్ల ట్రిప్టోఫాన్ లభిస్తుంది. ఇది ఒక అమైనో యాసిడ్. నిద్రను ప్రేరేపిస్తుంది. శరీరంలో సెరొటోనిన్ అనే హార్మోన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి ఉన్నవారు రాత్రి పూట యాలకుల పాలను తాగితే ప్రయోజనం ఉంటుంది.

**మానసిక ఆరోగ్యానికి..**

యాలకుల పాలను తాగడం వల్ల నాడీ మండల వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గి డిప్రెషన్ నుంచి బయట పడతారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. మెదడు చురుగ్గా మారి యాక్టివ్ గా ఉంటుంది. మరుసటి రోజు ఉత్తేజంగా పనిచేస్తారు. యాలకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. అసిడిటీ, కడుపు నొప్పి ఉన్నవారు ఈ పాలను తాగితే ఎంతగానో ప్రయోజనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. యాలకుల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించడంలో సహాయం చేస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. అలాగే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది.


**బీపీ తగ్గేందుకు..**

యాలకుల్లో పొటాషియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తాయి. యాలకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిల్లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. యాలకుల పాలను తాగడం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షించుకోవచ్చు. గుండె సంబంధిత వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా గుండె పోటు రాకుండా ఉంటుంది. యాలకుల్లో సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్, యాంటీ సెప్టిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల యాలకుల పాలను సేవిస్తే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్ల ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

**వాపులు, నొప్పులకు..**

యాలకుల పాలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ సమస్య తగ్గుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. యాలకుల పాలలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. క్యాల్షియం, ప్రోటీన్లు, విటమిన్ డి, అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా రక్షిస్తాయి. ఎముకలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. మెటబాలిజం పెరిగేలా చేస్తాయి. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఒక కప్పు పాలలో 2 లేదా 3 యాలకులను వేసి బాగా మరిగిస్తే యాలకుల పాలు రెడీ అవుతాయి. కాస్త తేనె కలిపి తాగితే రుచిగా ఉండడమే కాదు, అనేక ప్రయోజనాలను అందిస్తాయి.

# టీటీడీకి విరాళంగా ఇంటిని అందజేసిన హైదరాబాద్ దంపతులు



ఆపద మొక్కులవాడు వేంకటేశ్వరస్వామికి భక్తులు ఆస్తుల సమర్పణను కొనసాగిస్తున్నారు. ఆపద మొక్కులవాడు వేంకటేశ్వరస్వామికి భక్తులు ఆస్తుల సమర్పణను కొనసాగిస్తున్నారు. మాజీ ఐఆర్ఎస్ అధికారి భాస్కర్‌రావు మరణానంతరం వీలునామా ద్వారా రూ.3 కోట్ల విలువ గల ఇంటిని, రూ.66 లక్షల బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లను స్వామివారికి సమర్పించారు.ఆయనను ఆదర్శంగా తీసుకున్న హైదరాబాద్ మల్కాజ్‌గిరి వసంతపురి కాలనీకి చెందిన టి.సునీత దేవి, టి.కనక దుర్గ ప్రసాద్ దంపతులు రూ.18.75 లక్షల విలువైన 250 చదరపు గజాల గల ఇంటి మంగళవారం శ్రీవారికి విరాళంగా అందించారు. ఈ దంపతులకు సంతానం లేకపోవడంతో ఆస్తిని శ్రీవారికి చెందేలా వీలునామా రాసి స్వామివారిపై అపారమైన భక్తిని చాటుకున్నారు. ఆస్తికి సంబంధించిన పత్రాలను మంగళవారం తిరుమలలోని అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి అందజేశారు.

**ఆగస్టు నెలలో తిరుమలలో విశేష పర్వదినాలు ..**

శ్రీవారి ఆలయంలో ఆగస్టు నెలలో జరగనున్న విశేష పర్వదినాలవరాలను టీటీడీ(%ుణ%) ప్రకటించింది. ఆగస్టు 2న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ వర్ధంతి, ఆగస్టు 4న తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ, 5న తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలు ప్రారంభమవుతాయని వివరించారు.7న తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలు ముగింపు, 8న ఆళ్వందార్ల వర్ష తిరు నక్షత్రం, 9న శ్రావణ పౌర్ణమి గరుడసేవను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఆగస్టు 10న తిరుమల శ్రీవారు విఖనసాచార్యులవారి సన్నిధికి వేంచేపు, ఆగస్టు 16న గోకులాష్టమి ఆస్థానం, 17న తిరుమల శ్రీవారి సన్నిధిన శిక్యోత్సవం, ఆగస్టు 25న బలరామ జయింతి, వరాహ జయంతిని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ అధికారులు తెలిపారు

# శ్రీశైలం జలాశయానికి భారీ వరద ప్రవాహం..



ఏడు గేట్లు ఎత్తివేత శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతున్నది. జూరాల, సుంకేశుల నుంచి శ్రీశైలానికి ప్రస్తుతం 2,68,785 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నది.శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతున్నది. జూరాల, సుంకేశుల నుంచి శ్రీశైలానికి ప్రస్తుతం 2,68,785 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నది. జూరాల జలాశయం పంప్‌హౌస్‌ల నుంచి 27,395 క్యూసెక్కులు, జూరాల స్పిల్‌వే నుంచి 1,19,064 క్యూసెక్కుల వరద వస్తుందని అధికారులు తెలిపారు. అలాగే సుంకేవుల జలాశయం నుంచి 1,22,326 క్యూసెక్కుల వరద నీరు వస్తుందని పేర్కొన్నారు. పరివాహక ప్రాంతాల నుంచి మొత్తంగా 2,89,670 క్యూసెక్కుల వరద వస్తుందని పేర్కొన్నారు. కుడి, ఎడమ గట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుందని చెప్పారు.విద్యుత్ ఉత్పత్తి ద్వారా సాగర్ వైపుగా 65,712 క్యూసెక్కుల నీరు విడుదలవుతుందని తెలిపారు. కుడిగట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 30,397 క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 35,315 క్యూసెక్కుల నీరు విడుదలవుతుందని పేర్కొన్నారు. అలాగే స్పిల్‌వే గేట్ల ద్వారా 1,90,099 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది. ఏడు గేట్లను పది అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు.

# డెబిట్ కార్డు తరహాలో డిజిటల్ రేషన్ కార్డులు..



ఆగస్టు 25 నుంచి పంపిణీ చేస్తామన్న ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏపీలో కొత్త రేషన్ కార్డులపై ఆ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 25వ తేదీ నుంచి 31 వరకు రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అక్రమాలకు ఆస్కారం లేకుండా క్యూఆర్ కోడ్‌లతో డిజిటల్ రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు. డెబిట్ కార్డు తరహాలో డిజిటల్ రేషన్ కార్డులు.. ఆగస్టు 25 నుంచి పంపిణీ చేస్తామన్న ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏపీలో కొత్త రేషన్ కార్డులపై ఆ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 25వ తేదీ నుంచి 31 వరకు రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అక్రమాలకు ఆస్కారం లేకుండా క్యూఆర్ కోడ్‌లతో డిజిటల్ రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు.కొత్త రేషన్‌కార్డులపై రాజకీయ నేతల ఫొటోలు ఉండవని నాదెండ్ల మనోహర్ తెలిపారు. డెబిట్ కార్డు తరహాలో ఈ కార్డులు ఉంటాయని పేర్కొన్నారు. కొత్తగా 9 లక్షల మందికిపైగా అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 29,796 రేషన్ షాపుల్లో ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ పంపిణీ చేస్తామని తెలిపారు. 25 నుంచి 30వ తేదీ వరకు వృద్ధులకు రేషన్ డోర్ డెలివరీ చేయనున్నట్లు చెప్పారు. ఐదేళ్లలోపు, 80 ఏళ్లు దాటిన వారికి ఈకేవైసీ అవసరం లేదని స్పష్టం చేశారు

# ఢిల్లీ తెలుగు జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాస్, సూర్యకిరణ్



ఢిల్లీ తెలుగు జర్నలిస్ట్స్ అసోసియేషన్(డీటీజేఏ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా టి. శ్రీనివాసరావు, తోగటి సూర్యకిరణ్(ఆంధ్రజ్యోతిచీఫ్ రిపోర్టం

తెలుగు జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాస్, సూర్యకిరణ్తెలుగు జర్నలిస్ట్స్ అసోసియేషన్(డీటీజేఏ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా టి. శ్రీనివాసరావు( తోగటి సూర్యకిరణ్(ఆంధ్రజ్యోతి చీఫ్ రిపోర్టర్) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శ్రీమతి పీ.కళా శ్రీనివాస్ (ప్రైమ్ 9 బ్యూరో చీఫ్) ఎండీ.మదాం కోశాధికారిగా ఏం.వి. శివరావు సంయుక్త కార్యదర్శులుగా ఎం.సత్య (ఆంధ్రప్రభ బ్యూరో చీఫ్), విద్యాసాగర్ (ఆంధ్రజ్యోతి కరస్పాండెంట్), ఎస్.నవీన్ కుమార్ (99 బ్యూరో చీఫ్)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాక్షి ఢిల్లీ ప్రతినిధి చైతన్యను అసోసియేషన్ సాదరంగా ఆహ్వానించింది.అలాగే, మరికొందరు జర్నలిస్టులు కూడా అసోసియేషన్‌లోకి రావడానికి సిద్ధంగా వుండటం, వారితో సహా తెలుగు మీడియా లోపనిచేస్తున్న వీడియో జర్నలిస్టులతో కలిపి త్వరలోనే విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి, కమిటీని మరింత విస్తరించాలని సమావేశం నిర్ణయించింది. ఢిల్లీలో పనిచేస్తున్న తెలుగు మీడియా జర్నలిస్టులందరి సంక్షేమానికి, సమస్యలు, ఇబ్బందులు పరిష్కారానికి వీలైనన్ని అన్ని మార్గాల ద్వారా ఒక నిర్దిష్ట కార్యాచరణ తో పనిచేయాలని నూతన కమిటీ నిర్ణయించింది

# చంద్రబాబు టైర్స్ కంపెనీ తెచ్చారు..



జగన్ కనీసం సైకిల్ ట్యూబ్ కంపెనీ అయినా తెచ్చారా.. మంత్రి డీబీవీ స్వామి ఎద్దేవా రాష్ట్ర అభివృద్ధి కోసం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి (డీబీవీ స్వామి) అన్నారు. జగన్ చంద్రబాబు టైర్స్ కంపెనీ తెచ్చారు.. జగన్ కనీసం సైకిల్ ట్యూబ్ కంపెనీ అయినా తెచ్చారా.. మంత్రి డీబీవీ స్వామి ఎద్దేవారాష్ట్ర అభివృద్ధి కోసం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి (డీబీవీ స్వామి) అన్నారు. జగన్ తన విధ్వంస పాలనలో సింగపూర్‌తో రాష్ట్రానికి ఉన్న సత్సంబంధాలను దెబ్బతీశారని ఆరోపించారు. కానీ ఇప్పుడు చంద్రబాబు మీద నమ్మకంతో పరిశ్రమలు ఏపీకి క్యూ కడుతున్నాయని తెలిపారు. చంద్రబాబు రాష్ట్రానికి అపోలో టైర్స్ కంపెనీ తెచ్చారని.. గత ఐదేళ్లలో జగన్ కనీసం సైకిల్ ట్యూబ్ కంపెనీ అయినా తెచ్చారా అని ఎద్దేవా చేశారు. నాడు కాకమ్మ కథలు చెప్పిన నాయకులు నేడు పెట్టుబడులపై విమర్శించడం సిగ్గుచేటు అని అన్నారు

**వైసీపీ నాయకులు ఎవర్నీ టచ్ చేయలేదు**

రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. కానీ కళ్లు లేని వైసీపీ కబోధులు దుష్ప్రచారం చేయడం బాధాకరమని అన్నారు. అభివృద్ధిని చూడలేకనే వైసీపీ నాయకులు విమర్శలు చేస్తోందని మండిపడ్డారు. కక్షపూరితంగా చర్యలు తీసుకోవాలంటే వైసీపీ నాయకులను ఇప్పటికే అరెస్టు చేసి ఉండొచ్చని తెలిపారు. కానీ వైసీపీ నాయకులు ఎవర్నీ టచ్ చేయలేదని చెప్పారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన వారిని చట్టపరంగా శిక్షించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

**జగన్ మైండ్ గేమ్ ఆడుతున్నారు: ఎంపీ అప్పలనాయుడు**

వైసీపీ హయాంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు భయపడ్డారని టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు. అప్పటి విధ్వంసం నుంచి ఏపీని బయటకు తెచ్చేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై ఏడాదిగా జగన్ అండ్ కో దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. పారిశ్రామికవేత్తలను భయభ్రాంతులకు గురిచేస్తూ జగన్ మైండ్ గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. ఆయనకు ప్రజలు అవకాశం ఇవ్వరని అన్నారు

# టీడీపీ అక్రమాలు రాసేందుకు బుక్‌లు సరిపోతలేవు.. అందుకే డిజిటల్ లైబ్రరీ తెస్తున్నాం: మార్గాని భరత్



రెడ్‌బుక్ తరహాలో వైసీపీ తీసుకొస్తున్న యాప్ గురించి మాజీ ఎంపీ మార్గాని భరత్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీడీపీ చేసే అక్రమాలు రాయడానికి బుక్‌లు సరిపోవడం లేదని.. అందుకే డిజిటల్ లైబ్రరీని క్రియేట్ చేశామని చెప్పారు. ఎవరైతే ఇబ్బందులకు గురయ్యారో వాళ్లు యాప్‌లో ఫిర్యాదు చేస్తే.. అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు.టీడీపీ అక్రమాలు రాసేందుకు బుక్‌లు సరిపోతలేవు.. అందుకే డిజిటల్ లైబ్రరీ తెస్తున్నాం: మార్గాని భరత్‌రెడ్‌బుక్ తరహాలో వైసీపీ తీసుకొస్తున్న యాప్ గురించి మాజీ ఎంపీ మార్గాని భరత్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీడీపీ చేసే అక్రమాలు రాయడానికి బుక్‌లు సరిపోవడం లేదని.. అందుకే డిజిటల్ లైబ్రరీని క్రియేట్ చేశామని చెప్పారు. ఎవరైతే ఇబ్బందులకు గురయ్యారో వాళ్లు యాప్‌లో ఫిర్యాదు చేస్తే.. అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు.తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో మంగళవారం నాడు వైఎస్ జగన్ అధ్యక్షతన జరిగిన పీఏసీ సమావేశంలో మార్గాని భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీ రెడ్‌బుక్ పెట్టిన తర్వాత ప్రజలు, వైసీపీ మద్దతుదారులను చిత్రవధలు పెడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ కార్యకర్తలను అన్యాయంగా ఇబ్బంది పెడుతున్న ఘటలను నమోదు చేయడానికి ఒక యాప్‌ను తీసుకొస్తున్నామని తెలిపారు. ఎవరైతే ఇబ్బందులు పడ్డారో వాళ్లు తమ పేర్లు, వివరాలతో పాటు ఆ ఘటనకు సంబంధించిన పత్రాలు, వీడియోలు వంటి ఆధారాలను కూడా సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఇవన్నీ డిజిటల్ లైబ్రరీలో స్టోర్ అవుతుందని.. అధికారంలోకి వచ్చిన తర్వాత వీటిని పరిశీలించి.. వేధింపులకు గురిచేసిన వారికి వడ్డీతో సహా చెల్లిస్తామని తెలిపారు. ఈ డిజిటల్ లైబ్రరీ విషయంలో ఎలాంటి కక్ష సాధింపులు లేవని మార్గాని భరత్ స్పష్టం చేశారు. రెడ్‌బుక్‌లో డైరెక్ట్‌గా వాళ్లే పేర్లు రాసుకుని, వైసీపీ నాయకులను, మద్దతుదారులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. కానీ ఈ యాప్‌లో ఫిర్యాదు చేసిన వారు ఇచ్చిన ఆధారాలను బట్టి విచారణ చేస్తామని పేర్కొన్నారు.ఇక జగన్ పర్యటనలకు అడ్డంకులు సృష్టించడంపైనా మార్గాని భరత్ మండిపడ్డారు. జగన్ ప్రజాదరణ ఉన్న నాయకుడు అని.. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారని తెలిపారు. అలా జనాలు రావడంతో కూటమి నాయకుల కడుపు మండుతుందని పేర్కొన్నారు. అందుకే అడుగడుగునా జగన్ పర్యటనలు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నారా లోకేశ్ పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తుచేశారు. మేం అడ్డంకులు సృష్టిస్తే లోకేశ్ పాదయాత్ర చేసేవారా అని ప్రశ్నించారు. చంద్రబాబును, పవన్ కల్యాణ్‌ను ఎప్పుడైనా అడ్డుకున్నామా అని అడిగారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చినప్పుడు ఎందుకు ఆంక్షలు పెట్టడమని నిలదీశారు.రోడ్డుపై చంద్రబాబు వెళ్తే జనాలు రావడం లేదని.. అందుకే జగన్‌పై కక్ష గట్టారని మార్గాని భరత్ అన్నారు. చూస్తుంటే జగన్‌పై మీరే దాడులు చేస్తారని అనిపిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో ఉన్నంత మాత్రాన మీరు రాజులు కాదని.. ఇది రాచరికం కాదని తెలిపారు. వైసీపీ నేతలపై దాడులు చేసిన ఎవ్వరినీ వదిలిపెట్టమని స్పష్టంచేశారు

# రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు చేయాలి : కేసీఆర్



రాష్ట్ర ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం.. వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడం కోసం.. రాజీ లేని పోరాటాలు మరింత ఉధృతం చేయాలి అని బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం.. వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడం కోసం.. రాజీ లేని పోరాటాలు మరింత ఉధృతం చేయాలి అని బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాగునీటి రంగాన్ని ఆగం చేసే దిశగా.. ఆంధ్రా ప్రభుత్వం నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లోనూ నిలువ రించాల్సిందే అని కేసీఆర్ తేల్చిచెప్పారు. అందుకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను క్షేత్ర స్థాయిలో పోరాటాల కోసం కార్యోన్ముఖులను చేయాలని పార్టీ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర రైతాంగసంక్షేమం కాపా డడంవ్యవసాయ సంక్షోభాన్ని నివారించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పాలన వైఫల్యాలను ఎండగడుతూ తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు పార్టీ తరపున క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ మీద ఎర్రవెల్లి నివాసంలో అధినేత కేసీఆర్ సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు పార్టీ సీనియర్ నేతలు హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు.తెలంగాణ రైతుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి ఆంధ్రా ప్రయోజనాలను కాపాడేందుకు స్వయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే పాలనా విధానాలను అమలు చేయడం దుర్మార్గం అని కేసీఆర్ మండిపడ్డారు. తమను నమ్మిన పాపానికి, తెలంగాణ రైతాంగానికి.. శాశ్వత అన్యాయం వడిగడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు వైఖరిని తీవ్రంగా ఎండగట్టాలి. ఇక్కడ చంద్రబాబు.. అక్కడ మోదీల ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్ర సీఎం తహతహ లాడుతుండడాన్ని తెలంగాణ సమాజం గమనిస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా పండబెట్టి.. వానాకాలం నాట్లు అయిపోతున్నా కూడా.. ఇంతవరకు రైతాంగానికి సాగునీరు అందించని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రజాక్షేత్రంలో నిలదీయాలి. కన్నేపల్లి పంప్ హౌస్ దగ్గర గోదావరి జలాలను ఎత్తిపోయాలి. పంపులను ఆన్ చేయాలి. చెరువులు, కుంటలు, రిజర్వాయర్లను నింపాలని కేసీఆర్ డిమాండ్ చేశారు.రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉంది. రైతులు వరి నాట్లు వేసుకుంటున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరం దీని మీద పోరాటాలు చేయాలి. కాంగ్రెస్, బీజేపీ పరస్పరం ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. దీనిమీద బీఆర్ఎస్ పార్టీ గట్టిగా రెండు పార్టీలను నిలదీయాలి. ఇప్పటికే ప్రజా సమస్యల మీద పోరాడేందుకు బీఆర్ఎస్ విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేస్తున్న దిశగా%ొ% మిగతా అన్ని అనుబంధ వ్యవస్థలను బలోపేతం చేసి వాళ్లను క్షేత్రస్థాయిలో పోరాటంలో ప్రజలతో మమేకం చేయాలని కేసీఆర్ సూచించారు


# మంత్రి సీతక్క నిర్లక్ష్యం.. ఊరు ఖాళీ చేసి వెళ్తున్న ప్రజలు





మంత్రి సీతక్క నిర్లక్ష్యం కారణంగా ఆ గ్రామ ప్రజలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. వరదలకు ఊరు మునిగిపోతున్నా.. వంతెన నిర్మాణం పూర్తిచేయించకపోవడంతో అడవిలో బిక్కుబిక్కుమంటూ సాయం కోసం ఎదురుచూస్తున్నారు. . మంత్రి సీతక్క నిర్లక్ష్యం కారణంగా ఆ గ్రామ ప్రజలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. వరదలకు ఊరు మునిగిపోతున్నా.. వంతెన నిర్మాణం పూర్తిచేయించకపోవడంతో అడవిలో బిక్కుబిక్కుమంటూ సాయం కోసం ఎదురుచూస్తున్నారు. .ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలో గత సంవత్సరం వచ్చిన వరదలకు వంతెన తెగిపోయింది. దీంతో కొండాయి గ్రామం నీటమునిగింది. ఈ సమయంలో పలువురు గ్రామస్తులు ప్రాణాలు కోల్పోయారు. ఇది జరిగి ఏడాది అవుతున్నప్పటికీ వంతెన పునఃనిర్మాణానికి మంత్రి సీతక్క చొరవ తీసుకోలేదు.వంతెనఇంకా పూర్తికాకపోవ దంతో.. మళ్లీ భారీ వర్షాలు పడుతుండటంతో కొండాయి గ్రామంలోకి వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో భయభ్రాంతులకు గురైన గ్రామస్తులు పక్కనే ఉన్న దొడ్ల గ్రామానికి వలసవెళ్లారు. కానీ వారు రానివ్వకపోవడంతో అడవిలోకి వెళ్లిపోయారు. దాదాపు 30కి పైగా కుటుంబాలు అడవిలోనే కర్రలతో గుడిసెలు వేసుకుని తలదాచుకున్నారు. అయితే అక్కడ కూడా అటవీ శాఖ అధికారులు ఉండనివ్వకపోవడంతో ఎక్కడికి వెళ్లాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ఏ ఈ క్రమంలో మంత్రి సీతక్కపై కొండాయి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఆస్తి, ప్రాణ నష్టం జరిగినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడుతున్నారు. ఎన్ని సంవత్సరాలు గడిచినా తమ గోస తీర్చడం లేదని.. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం ఫొటోలు దిగి వెళ్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# సెటాతో లాభమెంత?



భారత్, బ్రిటన్ దేశాల మధ్య ఇరుదేశాల ప్రధానులు నరేంద్ర మోదీ, కీర్ స్టార్మర్ సమక్షంలో సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సెటా)పై గత గురువారం సంతకాలు జరిగాయి. దీనినే 'ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్' అని కూడా అంటున్నారు. మూడు సంవత్సరాల పాటు సుదీర్ఘంగా కొనసాగిన సంప్రదింపుల పర్యవసానంగా రూపొందిన భారత్-బ్రిటన్ వాణిజ్య ఒప్పందం లాభనష్టాలపై ప్రస్తుత టారిఫ్ యుద్ధాల నేపథ్యంలో సహజంగానే విస్తృత చర్చ జరుగుతున్నది. సెటా కింద బ్రిటన్ తన దిగుమతుల్లో 99 శాతం సరుకులపై టారిఫ్‌లు ఎత్తివేయనున్నది. భారత్ ఎగుమతి చేసే వస్త్రాలు, పాదరక్షలు, తివాచీలు, వాహనాలు, చేపలు, పండ్లు మొదలైనవాటిపై సున్నా సుంకం ఉంటుంది. అయితే సుంకాలు ఎత్తివేసిన సరుకులన్నీ భారత్ ఎగుమతి చేసేవి కాకపోవడం గమనార్హం. అనేక వస్తువులు, వాటి ధరల విషయంలో చైనాతో భారత్ పోటీ పడాల్సిరావడం మామూలు విషయమేమీ కాదు. సెటా వల్ల ఇతర నష్టాలూ ఉన్నాయి. మొదటి ఏడాది భారత్‌కు రూ.4,060 కోట్ల నష్టం వాటిల్లుతుందని గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీషియేటివ్ సంస్థ అంచనా వేస్తున్నది. ఈ నష్టం ఏటా పెరుగుతూ పదేండ్ల తర్వాత ఏడాదికి రూ.6,345 కోట్లకు చేరుకుంటుందని అంటున్నారు. అదే సమయంలో బ్రిటన్‌కూ తొలి ఏడాది సుంకాల ఎత్తివేత వల్ల రూ.3,884 కోట్ల నష్టం వస్తుంది. అంటే రెండు దేశాలూ ఇస్తినమ్మ వాయినం అన్నట్టుగా ఎంతో కొంత నష్టాన్ని భరించక తప్పదన్న మాట. సుంకాల ఎత్తివేత నష్టాలను అలా ఉంచితే, సెటాతో బ్రిటన్ నుంచి నాణ్యత లేని ఉత్పత్తులకు, ముఖ్యంగా ఆరోగ్యానికి హాని చేసే బిస్కెట్లు, చాక్లెట్లు, శీతల పానీయాలకు తలుపులు బార్లా తెరిచినట్టు అవుతుందనే ఆందోళన వ్యక్తమవుతున్నది. వీటిని వెన్నంటి అధిక బరువు, మధుమేహం వంటి అనారోగ్య సమస్యలు వస్తాయనేది జగమెరిగిన సత్యం. ఇంకా బ్రిటన్ నుంచి దిగుమతయ్యే ఖరీదైన మద్యం, కార్ల ధరలు భారత్‌లో దిగివస్తాయి. దీనివల్ల సామాన్యులకు ఒరిగేదేమిటనేది ప్రశ్న. వాణిజ్య ఒప్పందంలో భాగంగా కార్ల దిగుమతిపై భారత్ సుంకాలు ఎత్తివేయడం ఇదే ప్రథమం. బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకునే సూపర్ లగ్జరీ కార్లపై సుంకం ప్రస్తుత 110 శాతం నుంచి పదేండ్లలో 10 శాతానికి తగ్గిపోనున్నది. ఏసీలు, వాషింగ్ మెషిన్ల వంటి గృహోపకరణాలపైనా సుంకాలు దశలవారీగా సున్నాకు పడిపోతాయి. ఇవేవీ అత్యవసర సరుకుల జాబితా కిందకు రావని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ ఒప్పందం సరుకులకు మాత్రమే కాకుండా సేవల రంగంలోనూ బ్రిటిష్ కంపెనీలకు అవకాశాలు కల్పించడం తీవ్రంగా ఆలోచించాల్సిన విషయమే. భారత్‌లో ఆఫీసులు లేని కంపెనీలూ సేవల రంగంలో ప్రవేశించడానికి ఇది అనుమతిస్తున్నది. న్యాయసేవలను ఈ పరిధిలో చేర్చకపోవడం గుడ్డిలో మెల్లగా భావించవచ్చు. తాత్కాలిక ఉద్యోగాలపై బ్రిటన్‌కు వెళ్లే భారతీయులకు అక్కడి సామాజిక భద్రతా పథకాల్లో చేరాల్సిన అవసరం లేకుండా చేసే మరో ఒప్పందంపై సెటాతో పాటే సంతకాలు జరగడం విశేషం. టీ, కాఫీ, బంగారు బిస్కట్ల విషయంలో సుంకాల కొనసాగింపు ద్వారా భారత్ జాగ్రత్తలు పాటించడం ముదావహం. నిజానికి బ్రిటన్‌తో భారత్ వాణిజ్యం చాలా తక్కువ. భారత్ ఎగుమతుల్లో బ్రిటన్ వాటా 3.3 శాతమైతే, దిగుమతుల్లో 1.2 శాతం మాత్రమే. ఈ నేపథ్యంలో సెటాపై మోదీ ప్రభుత్వం చేస్తున్న హంగామా కొంచెం అతిగానే కనిపిస్తున్నది.

# నిజాయితీ లేని రాహుల్ మాటలు

వరుసగా మూడుసార్లు అధికారంలోకి రాలేకపోయిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీకి, కనీసం ఈసారైనా అవకాశం సంపాదించాలనే తపన పెరుగుతుండటంతో, అకస్మాత్తుగా బీసీలపై ప్రేమ కలుగుతున్నది. ఆయన ఈ నెల 24, 25 తేదీలలో బీసీల గురించి ఢిల్లీలో అన్న మాటలను గమనించండి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం జరిపిన కులగణన దేశంలో సామాజిక న్యాయానికి మైలురాయి అవుతుందని, మొత్తం దేశానికి మార్గదర్శి కాగలదని, ధనమూ, భూమి ఎవరి చేతిలో ఉన్నాయో ఇపుడు తెలుస్తుందని అన్నారు. తెలంగాణ కులగణన దేశ రాజకీయాల్లో భూకంపమవుతుందని కూడా అన్నారు. అంతటితో ఆగక, ఇన్నేళ్ళుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు కులగణన చేయకపోవటం పార్టీ తప్పుకాదని, తనదని, ఈ వర్గాల చరిత్ర, సమస్యలు కొంతముందుగా తెలిసి ఉంటే, అప్పుడే ఈ పనిచేసేవారమని చెప్పారు. ఈ మాటలలో ప్రస్తావనకు వచ్చిన రెండు విషయాలు ముందుగా చూసి, తక్కిన చర్చలోకి తర్వాత పోదాం. తెలంగాణలో జరిగిన కులగణనను మైలురాయి అని, దేశానికే ఆదర్శమని ప్రకటిస్తున్న రాహుల్ గాంధీ, ఆ ప్రక్రియపై బీసీ వర్గాల నుంచే వస్తున్న తీవ్ర అభ్యంతరాలను, వారు ఎత్తిచూపుతున్న లోపాలను, ఆ లెక్కలు ఏ విధంగా నియమ నిబంధనలకు విరుద్ధమైనవో ఇస్తున్న వివరణలను, కోర్టుల ముందు నిలవబోవన్న వాదనలను పరిగణనలోకి తీసుకున్నారా? తీసుకుని ఉంటే, బీసీల పట్ల నిజాయితీ గలవారు ఇటువంటి సర్టిఫికెట్లు ఇవ్వలేరు. బీసీల ఓట్ల కోసం కపటంగా వ్యవహరించదలచిన వారు మాత్రమే ఆ పనిచేయగలరు. ఆ వర్గాల స్థితిగతుల గురించి తనకు ఇప్పుడు స్పృహ కలిగిందంటున్న కాంగ్రెస్ నాయకుడు, కనీసం ఇప్పటికైనా అట్లా కలిగిన మాట నిజమే అయితే, తెలంగాణ కులగణనపై వ్యక్తమవుతున్న భిన్నాభిప్రాయాలు ఏమిటో తెలుసుకొని వివేచించేవారు. ఆయన పక్షాన, తనకు పూర్తిగా నమ్మకస్థురాలనే పేరున్న ఏఐసీసీ పర్యవేక్షకురాలు ఒకరు ఇక్కడ మకాం చేసి ఉన్నందున, ఆ భిన్నాభిప్రాయాలు ఏమిటో ఆయన చెవిన పడి ఉంటాయనే భావించాలి. వాటి గురించి తన అభిప్రాయమేమిటో మనకు తెలియదు. కానీ, ఈ రెండు రోజుల తన మాటలను బట్టి మాత్రం, ఆయన బీసీ వర్గాల ఆక్షేపణలను పట్టించుకోదలచుకోలేదనో, పట్టించుకోదగినవి కాదనుకున్నారనో భావించాలి.

అనగా, ప్రజాస్వామికమైన ఆక్షేపణలు అవే బీసీ ముఖ్యుల నుంచి వస్తున్నా లెక్కచేయని నాయకుడు, ఆ వర్గాలపై తనకు కొన్ని దశాబ్దాల రాజకీయం తర్వాత అవగాహన, ప్రేమ ఇపుడు కలుగుతున్నదని మాట్లాడితే, చిత్తశుద్ధితో కూడిన మాట అని ఆ వర్గాల వారు నమ్మాలన్న మాట. ఆయనకు చిత్తశుద్ధి ఉండినట్టయితే, ఆయా విమర్శకులతో హైదరాబాద్‌లోనో, ఢిల్లీలోనో సమావేశమై, వారి అభిప్రాయాలు విని, కులగణన విధానంలో మార్పులు అవసరమని తోస్తే ఆ పనిచేసి, అపుడు ఆ నివేదికను దేశానికి ఆదర్శం వగైరాలు అని ఉంటే బాగుండేది. ఆ విధంగా, ఆ తర్వాత కోర్టులలో ఏమి జరిగినా, ముందు డేటా అనేది సవ్యంగా ఉంటుంది. నిజానికి ఆ లోపభూయిష్టమైన గణన అయినా సరిగా జరగలేదన్నది అందరూ మాట్లాడుతున్నదే. ఆ ప్రశ్నావళిలో అక్కర లేని ప్రశ్నలు అనేకం ఉండటం, సేకరణ సిబ్బంది చాలా ఇళ్లకు వెళ్లకపోవటం, పోయిన ఇళ్లలో పలుచోట్ల ప్రజలు ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేందుకు ఇష్టపడకపోవటం వంటి కారణాలతో డేటా సేకరణ అన్నదే అసంపూర్తిగా తయారైంది. వివరాలు ఇవ్వని కుటుంబాల వద్దకు వెళ్లి జరిపిన రెండవ సర్వే కూడా విఫలమైందని అధికారులే వెల్లడించారు. ఒకవైపు బీసీ ప్రముఖుల అభ్యంతరాలు, మరొకవైపు పైన పేర్కొన్న పలు లోపాలను కలిపి చూసినపుడు, తెలంగాణ కులగణన నామకార్థపు నివేదిక మాత్రమేనని ఎవరైనా చెప్పగలరు. అయినప్పటికీ రాహుల్‌గాంధీ దానిని ఆకాశానికెత్తి మాట్లాడటం, తన రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకోవటానికే తప్ప, అందులో నిజాయితీ కనిపించదు. ఒకవేళ ఆ లెక్కింపు అన్నివిధాలా సక్రమంగా జరిగి ఉంటే, ఆ మేరకు రిజర్వేషన్లు పెరిగి ఉండేవా? కేంద్ర ప్రభుత్వం చట్ట ప్రకారం ఆ పని చేసేదా? అంతిమంగా కోర్టులు ఏమనేవి? అందరూ ఒత్తిడి చేసి రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేయించటం వీలయ్యేదా? వంటివి తర్వాతి ప్రశ్నలు. కానీ, అసలు మౌలికంగా జరుగవలసిన కులగణన సవ్యంగా జరుగనప్పుడు ముందుకుపోయేది ఏ విధంగా? అప్పుడు జరిగేది, లోపల సరుకు లేని ఒక గుల్ల బొమ్మను తయారుచేసి ముందుపెట్టి, అది గాలికి కిందపడి పగిలిపోతే, చూశారా బొమ్మను చేయనైతే చేశామని బుకాయించేందుకు తప్ప అదెందుకూ పనికిరాదు. అదట్లుంచి, కులగణన నేడు గాక రేపు జరిగినా కోర్టుల నుంచి 50 శాతం ప్రశ్న ఎదురవుతుంది. అటువంటప్పుడు, కాంగ్రెస్ నాయకునికి ఓట్లపై గాక బీసీలపై ప్రేమ ఉంటే, ఆ సీలింగ్ ఎత్తివేతకు తక్కిన 'ఇండియా' కూటమి పార్టీలతో కలిసి ప్రభుత్వం వద్ద ప్రతిపాదించటం, ఒత్తిడి తేవటం చేయవచ్చు. అందుకు కాదనటం బీసీనని చాటిచెప్పుకొనే ప్రధానికి తేలిక కాదు. కాంగ్రెస్ విమర్శలను తిరస్కరిస్తున్న బీజేపీ, మీరు బీసీని ముఖ్యమంత్రి చేయండి, కాంగ్రెస్ పార్టీని గాంధీ కుటుంబం నుంచి విముక్తం చేసి బడుగు, బలహీన వర్గాలకు అప్పగించండి వంటి సవాళ్లను విసురుతున్నది. ఆ రొటీన్ రాజకీయాలను పక్కన ఉంచితే బీసీ కులగణన, రిజర్వేషన్లు అనే తక్షణ విషయాలకు సంబంధించి మాత్రం తమ నివేదిక దేశానికే ఆదర్శం, గేమ్‌ఛేంజర్, భూకంపం వంటి ఆర్భాటపు ప్రకటనలు చేయటానికి ముందు రాహుల్‌గాంధీ చేయవలసినవి అనేకం ఉన్నాయి.

ఇంతకాలం కులగణన జరుగకపోవటం తన పొరపాటే తప్ప కాంగ్రెస్ పార్టీది కాదని రాహుల్ మరొక మాట అన్నట్టు మొదట చూశాం. ఈ విషయమై చెప్పుకోవాలె గానీ చాలా చాలా ఉన్నాయి. పార్టీ గురించి, ఆయన గురించి కూడా. ఒక్క మాటలో చెప్పాలంటే ఆ పార్టీ, ఆయన కూడా మొదటినుంచి బీసీలను మాత్రమే గాక బడుగు, బలహీన వర్గాలన్నింటిని తమ అధికారం కోసం ఉపయోగించుకుంటూ వస్తున్నారు. తెలియకనో, పొరపాటునో కాదు. తెలిసి తెలిసి ఉద్దేశపూర్వకంగా. ఇది ఊహాగానపు మాట కాదని చెప్పేందుకు బలమైన వాదనలు ఎన్నయినా ఉన్నాయి. ఆ వాదనలు స్వయంగా బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలు కొన్ని దశాబ్దాలుగా చేస్తున్నవే. అందుకే వారు కాంగ్రెస్ నుంచి దూరమై తమ పార్టీలు ఏర్పాటు చేసుకోవటం, లేదా ఇతర పార్టీ ల వైపు మొగ్గటం చేస్తూ వస్తున్నారు. రాహుల్ గాంధీ మకుటం లేని యువరాజుగా కాంగ్రెస్‌లోకి 2004లో ప్రవేశించిన తర్వాత ఇరవయ్యేండ్ల కాలంలో ఈ ధోరణి తగ్గకపోగా మరింత పెరుగుతున్నది. అది ఆయన గమనించలేదా? తను బీసీల విషయం ఇన్నాళ్లు గుర్తించలేదని, ఇప్పుడు గుర్తించానని, లోగడ గుర్తించి ఉంటే పొరపాటును దిద్దుకునేవాడినని ఆయన ఇప్పుడు అంటున్న మాటల్లోనూ ఓట్ల కోసం చేసే కపటపు నటనలే తప్ప నిజాయితీ లేదు. 2004 కన్న ఎంతో ముందే బలంగా మొదలైన బీసీ వాదం, కులగణన డిమాండ్లు, రిజర్వేషన్ల హెచ్చింపు డిమాండ్లు రిజర్వేషన్లు అట్లుండగా తమ పార్టీలో పార్టీ ప్రభుత్వాలలో బీసీలకు పదవుల డిమాండ్ల వంటివన్నీ గత 20 ఏండ్లుగా ఆయన కండ్లముందే కదలుతూ వస్తున్నాయి.బయట అంతగా తెలియని మరొక విషయం చెప్పాలి. ఆయన రాజకీయాలలోకి వచ్చిన కొత్తలో, అప్పుడు యూపీలో కాంగ్రెస్ అతి బలహీనం గనుక, తమ సంప్రదాయిక స్థావరమైన అక్కడ పుంజుకుంటే గాని కేంద్రాధికారం సాధ్యం కాదని చెప్పి, అదెట్లా సాధించాలో అర్థం చేసుకునేందుకు రాహుల్‌గాంధీ తరచూ సాయంత్రం పొద్దుపోయినాక జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)కి వెళ్లి ప్రొఫెసర్లతో చర్చలు జరిపేవారు. వారు ఆయనకు, యూపీలో వెనుకబడిన తరగతులు (బీసీలు), వారి సంఖ్యాబలం, రాజకీయ బలం, వారి సమస్యలు, వారిని ఆకర్షించటం గురించి చాలా చెప్పేవారు. ఆ ప్రకారం ఆయన ఏమి చేసి ఏమి సాధించారన్నది అట్లుంచితే, తనకు బీసీలు, వారి సమస్యల



గురించి తొలిరోజుల నుంచే స్పష్టంగా తెలుసునన్నది ఇక్కడ గుర్తించవలసిన విషయం. ఎవరూ చర్చించనిది మరొకటి ఉందిక్కడ. ఉదాహరణకు ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కలు తెలుసు. ఆ మేరకు చట్టాలున్నందున వారికి విద్య, ఉద్యోగాలు చట్టసభలలో రిజర్వేషన్లున్నాయి. వీటిలో కచ్చితంగా అమలవుతున్నది చట్టసభలవి మాత్రమే. తక్కినవి పలు కారణాలతో ఎడతెగని ఉద్యోగాల బ్యాక్‌లాగ్‌లు. వాటిని భర్తీ చేయగల మార్గాలున్నా అధికారంలో ఉన్నవారు ఆ పని చేయటం లేదు.

ఆ వర్గాలవారు పోరాడటం లేదు. మరి రేపు బీసీల లెక్కలు తేలితే ఏమి కావచ్చు? వీరికి రిజర్వేషన్లు, బ్యాక్‌లాగ్‌ల భర్తీకి రాహుల్‌గాంధీ పట్టుబట్టి ఏమైనా చేయగలరా? నిజమైన గేమ్‌ఛేంజర్ అది అవుతుంది తప్ప, తప్పుల తడక కులగణనల లెక్కలు, దానితో చేతులు దులుపుకొని బీసీలను భ్రమపెట్టడం, వారి ఓట్లు కొల్లగొట్ట జూడటం కాదు. బీసీల విషయం ఒకవైపు నడుస్తుంటుంది. రాహుల్‌కు బడుగు, బలహీనవర్గాల పట్ల చిత్తశుద్ధి ఉంటే, మరొకవైపు ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్‌ల భర్తీకి గల మార్గాలను సూచిస్తూ ఇప్పటికే గల నివేదికలను బయటకుతీసి ఆ మేరకు తమ పార్టీ పాలించే రాష్ట్రాలలో, ఇండియా కూటమి రాష్ట్రాలలో అమలుచేసి చూపాలి. తాము అమలుచేస్తూ ఎన్డీయే ప్రభుత్వాలను ఒత్తిడి చేయాలి. ఇది చేసినప్పుడు, బీసీల విషయంలోనూ నిజాయితీ చూపగలరనే నమ్మకం ఏర్పడుతుంది. తన తప్పును ఇప్పుడు గుర్తించాననే ప్రకటనకు ఆచరణపూర్వకమైన రుజువు లభిస్తుంది. 2004 నుంచి ఈ రోజు వరకు రాహుల్‌గాంధీ సమర్థత రుజువైన సందర్భాలు ఏమంటే చాలా ఆలోచించవలసి ఉంటుంది. అసమర్థతలు ఏమంటే మాత్రం తడుముకోకుండా ఎన్నో చెప్పవచ్చు. ప్రస్తుతం బీసీ కులగణనల గురించి తను మాట్లాడుతున్నదానిలోనూ అధికారపు ఆశల ఎత్తుగడలు మినహా సమర్థత అనదగ్గది కనిపించటం లేదు. ముఖ్యమైన విషయం మరొకటి చెప్పుకోవాలి. బీసీల సమస్యలన్నీ కులగణనకు మాత్రమే పరిమితమై లేవు. ఆ లెక్కల ప్రకారం జరిగే రాజకీయ, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు బీసీలలోని కొన్ని తరగతులకు ఉపయోగపడుతాయి. ఆ పరిధిలోకి రాని బీసీ రైతులు, పలు వృత్తులవారు, ఇతర పనిపాటల వారు అంతకన్న పెద్ద సంఖ్యలో ఉన్నారు. రాహుల్‌గాంధీకి ఈ విషయాలు, వారి స్థితిగతులు, వారి బాగు కోసం చేసిన ఉదాహరణకు భూ సంస్కరణల చట్టాలు, సహకార చట్టాలు, బ్యాంకింగ్ రుణాల నియమాలు మొదలైనవి తెలియవా? వాటి అమలు కాంగ్రెస్ పాలనాకాలంలోనూ ఎంత అధ్వాన్నంగా ఉందో తెలియదా? వాటి అమలుకు కులగణనతో నిమిత్తం లేదని తెలియదా? అట్లాగే, తను అంటున్నట్టు ఎవరిదగ్గర డబ్బు, భూములు ఉన్నాయో కులగణన జరిగితే గాని తెలియదా? అందువల్ల ఆయన తన నటనలను వెంటనే మానివేసి చిత్తశుద్ధి చూపితే అనేక సమస్యలు పరిష్కారమవుతాయి. కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్‌కు దూరమవుతున్న బీసీల ఓట్లు అప్పటికి ఏమైన కొంత తిరిగివస్తే రావచ్చు గాని, ఇటువంటి నిజాయితీ లేని మాటలు మాత్రం వారిని నమ్మించలేవు. రేవంత్ రెడ్డితో పాటు సహ నటుడు కావటం వల్ల ఉపయోగం ఉండదు.

# పుతిన్‌కు పది రోజులే గడువు..

# మాట వినకుంటే ఆంక్షలకు బలి కావాల్సిందే..!

తనను తాను శాంతి దూతగా ప్రకటించుకుంటున్న డొనాల్డ్ ట్రంప్ మరోసారి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పై మండిపడ్డారు. ఉక్రెయిన్‌తో శాంతి ఒప్పందం చేసుకోవాలని ఎన్నిసార్లు చెప్పినా పుతిన్ తీరు మారకపోవడంతో కఠిన చర్యలకు సిద్ధమవుతున్నట్టు ఆయన తెలిపారు. శాంతి ఒప్పందానికి 50 రోజుల గడువు ఇచ్చిన ట్రంప్ తాజాగా 12 రోజుల డెడ్‌లైన్ విధిస్తున్నట్టు పేర్కొన్నారు. 'పుతిన్ తీరుతో తీవ్ర నిరాశ చెందాను. ఆయన చాలా అందంగా మాట్లాడతారు. కానీ, రాత్రి పూట మాత్రం జనాలపై బాంబులతో దాడికి దిగుతారు. అందుకే.. ఇంతకుముందు ఆయనకు ఇచ్చిన 50 రోజుల గడువును కుదిస్తున్నా. వచ్చే 10 లేదా 12 రోజుల్లో పుతిన్ రాజీకి రావాలి. లేదంటే సెకండరీ ఆంక్షల్ని ఎదుర్కోక తప్పదు. వంద శాతం చెబుతున్నా ఈ నిర్ణయంలో ఎటువంటి మార్పు ఉండదు. ఈ విషయాన్ని నేను ఈ రోజు రాత్రి లేదా రేపు అధికారిక ప్రకటనతో వెల్లడిస్తాను' అని ట్రంప్ రష్యా అధ్యక్షుడిని హెచ్చరించారని బీబీసీ కథనం పేర్కొంది. రెండోసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ రష్యా ఉక్రెయిన్‌ల మధ్య సయోధ్య కోసం గట్టిగానే కష్టపడుతున్నారు. ఇరుదేశాల అధ్యక్షులను విడివిడిగా వైట్‌హౌస్‌కు రప్పించి మాట్లాడిన ఆయన సఫలీకృతం కాలేకపోయారు. జెలెన్‌స్కీ వెనక్కి తగ్గాలనుకున్నా.. పుతిన్ ససేమిరా అంటున్న వేళ ఆంక్షల మంత్రతో రష్యాను ఒప్పించాలని ట్రంప్ విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ఆ దేశంతో చమురు ఒప్పందం చేసుకొనే దేశాలపై టారీఫ్స్ విధిస్తామని.. తద్వారా రష్యాను దెబ్బకొట్టాలని ట్రంప్ భావిస్తున్నారు. అయితే.. ఆయన అస్త్రం ఏమేరకు ఫలితాన్నిస్తోందో చూడాలి.



## సోంపు గింజల నీళ్లను రోజూ తాగాల్సిందే..
## ఎందుకో తెలిస్తే ఇప్పుడే తాగడం ప్రారంభిస్తారు..!



భోజనం చేసిన తరువాత కొందరు సోంపు గింజలను తింటుంటారు. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవడమే కాదు, గ్యాస్ కూడా ఏర్పడకుండా అడ్డుకోవచ్చు. అయితే సోంపు గింజలను వాస్తవానికి రోజూ తినవచ్చు. కానీ వీటిని తినడం అంతగా ఇష్టపడకపోతే సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. లేదా రాత్రి పూట సోంపు గింజలను నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం ఆ నీళ్లను తాగవచ్చు. సోంపు గింజల నీళ్లను తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. సోంపు గింజల నీళ్లను తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణాశయ కండరాలు ప్రశాంతంగా మారుతాయి. దీంతో పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, కడుపు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అజీర్తి తగ్గుతుంది.

**బరువు తగ్గేందుకు..**

సోంపు గింజల నీళ్లను సేవించడం వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది. అసిడిటీ తగ్గుతుంది. ఐబీఎస్ అనే అనారోగ్య సమస్య ఉన్నవారు ఈ నీళ్లను తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. సోంపు గింజల నీళ్లను తాగడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఈ నీళ్లను తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. దీంతో బరువు తగ్గుతారు. ఈ నీళ్లలో సహజసిద్ధమైన డై యురెటిక్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో అధికంగా ఉండే నీటిని బయటకు పంపిస్తాయి. దీంతో బరువు తగ్గవచ్చు. ఈ నీళ్లను తాగడం వల్ల శరీరంలో ఉండే వ్యర్థాలు సైతం బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బరువు తగ్గాలనుకునే వారు ఈ నీళ్లను రోజూ తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.

**మూత్రాశయ సమస్యలకు..**

సోంపు గింజల నీళ్లను తాగడం వల్ల మూత్రం అధికంగా ఉత్పత్తి అవుతుంది. దీంతో శరీరంలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. ముఖ్యంగా సోడియం తగ్గించబడుతుంది. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. మూత్రాశయ సమస్యలు ఉన్నవారు ఈ నీళ్లను తాగితే మేలు జరుగుతుంది. మూత్రాశయ ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. మూత్రం ధారాళంగా సాఫీగా జారీ అవుతుంది. సోంపు గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్, క్వర్సెటిన్, విటమిన్ సి ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో తీవ్రమైన వ్యాధులు తగ్గిపోతాయి. ముఖ్యంగా గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది.

**మహిళల సమస్యలకు..**

సోంపు గింజల నీటిలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో సోడియంను తగ్గించడంతోపాటు రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు ఈ నీళ్లను రోజూ తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. సోంపు గింజల నీళ్లను తాగితే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె పోటు రాకుండా జాగ్రత్త పడవచ్చు. హార్మోన్ల సమస్యలు ఉన్నవారు రోజూ సోంపు గింజల నీళ్లను తాగుతుండాలి. ఈ గింజల్లో అధికంగా ఉండే ఫైటో ఈస్ట్రోజెన్స్ హార్మోన్ల అసమతుల్యతలను తగ్గిస్తాయి. ముఖ్యంగా మహిళలు ఈ నీళ్లను తాగితే హార్మోన్లు సరిగ్గా పనిచేస్తాయి. దీంతో రుతుక్రమం సరిగ్గా వస్తుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. ఇలా సోంపు గింజల నీళ్లను రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## సపోటా పండ్లను రోజూ తింటే ఎన్ని
## అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా..?



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

**డయాబెటిస్ ఉన్నా కూడా..**

సపోటా పండ్లలో విటమిన్లు ఎ, సి, ఇ లతోపాటు పలు రకాల బి విటమిన్లు, క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, ఐరన్, కాపర్ అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే పోషకాహార లోపం తగ్గుతుంది. శరీరానికి పోషణ లభిస్తుంది. సపోటా పండ్లు తియ్యగా ఉన్నప్పటికీ ఈ పండ్లలో ఉండేదంతా సహజసిద్ధమైన చక్కెరనే. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ 50 నుంచి 60 మధ్యలో ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా ఈ పండ్లను ఎలాంటి అభ్యంతరం లేకుండా తినవచ్చు. కానీ మోతాదులో తినాల్సి ఉంటుంది. సపోటా పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక ఈ పండ్లను తింటే మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లను తినడం వల్ల కడుపు ఉబ్బరంతోపాటు గ్యాస్, అసిడిటీ వంటి జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు.

**రోగ నిరోధక శక్తికి..**

సపోటా పండ్లలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరానికి శక్తి లభిస్తుంది. ఈ చక్కెరలు నిరంతరాయంగా రిలీజ్ అవుతూనే ఉంటాయి. దీంతో శక్తి లభిస్తూనే ఉంటుంది. ఈ పండ్లను ఉదయం తింటే రోజంతటికీ శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లు, రోగాలను తగ్గిస్తుంది. ఈ పండ్లలో ఉండే పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. అలాగే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది.

**గుండె ఆరోగ్యానికి..**

సపోటా పండ్లలో పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రిస్తాయి. రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. హైబీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ పండ్లను తింటే శరీరంలో అధికంగా ఉండే సోడియం బయటకు వెళ్లిపోతుంది. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది దీంతో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. ఈ పండ్లలో క్యాల్షియం అధికంగా ఉంటుంది కనుక వీటిని తింటే ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా మారుతాయి. సపోటా పండ్లను తింటే దంతాల ఆరోగ్యం మెరుగు పడుతుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. ఇలా ఈ పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## నో శాలరీ హైక్స్, సీనియర్ల నియామకాలు నిలిపివేత.. ఉద్యోగులకు టీసీఎస్ మరో షాక్..!




భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. అయితే, ఈ లేఆఫ్స్ ప్రకటన అనంతరం సంస్థ తాజాగా మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిసింది. కొత్త ఉద్యోగ నియామకాలను నిలిపివేసినట్లు సమాచారం. ఈ ఆర్థిక సంవత్సరంలో సీనియర్ లెవెల్ ఉద్యోగులను రిక్రూట్ చేసుకోకూడదని నిర్ణయించినట్లు తెలిసింది. అదేవిధంగా వార్షిక వేతనాల పెంపు, ఇంక్రిమెంట్లకు కూడా ఫుల్ స్టాప్ పెట్టినట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. అంతేకాదు, బెంచ్‌పై నియమిత కాలం కంటే ఎక్కువగా ఉన్న సిబ్బందిని కూడా తొలగించే ప్రక్రియను మొదలు పెట్టినట్లు సమాచారం. ఇప్పటికే ఉద్యోగులు 35 రోజులకు మించి బెంచ్‌పై ఉండకూడదనే నియమాన్ని టీసీఎస్ అమలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఇక మధ్యస్థ, సీనియర్ స్థాయి ఉద్యోగుల తొలగింపు ద్వారా టీసీఎస్‌కి ఏటా 300 నుంచి 400 మిలియన్ డాలర్లు అంటే రూ.2,400 కోట్ల నుంచి రూ. 3,600 కోట్ల వరకూ ఆదా అవుతుందని ఓ సీనియర్ ఐటీ విశ్లేషకుడు అంచనా వేశారు.

### టీసీఎస్‌లో 12వేల మంది ఔట్..!

కృత్రిమ మేధ రాకతో ప్రయోజనాల సంగతి ఏమోగానీ ఐటీ ఉద్యోగాలపై దీని ప్రభావం మాత్రం గట్టిగానే పడుతోంది. ఏఐ పుణ్యమాని ఇప్పటికే పలు దిగ్గజ సంస్థలు తమ స్టాఫ్‌ను తగ్గించుకుంటున్నాయి. భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) తన మొత్తం ఉద్యోగులలో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. అత్యంత వేగంగా సాంకేతిక మార్పులు చోటుచేసుకుంటున్న వేళ భవిష్యత్తు అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సంసిద్ధంగా ఉండక తప్పదని ఆయన అన్నారు. ఉద్యోగుల సంఖ్యను ఎందుకు తగ్గించవలసి వస్తోందన్న ప్రశ్నకు యావత్ ఐటీ పరిశ్రమ మార్పు చెందుతున్నదని, పని చేసే విధానాలు మారుతున్నాయని ఆయన బదులిచ్చారు. 2025 జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 6.13 లక్షల మంది టీసీఎస్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 2 శాతం మంది అంటే సుమారు 12,200 మంది ఉంటారు. లేఆఫ్‌లు జూనియర్ లెవెల్‌లో కాకుండా మిడిల్ మేనేజ్‌మెంట్, సీనియర్ లెవెల్స్‌లో అధికంగా ఉంటాయని కృతివాసన్ స్పష్టం చేశారు

## పడకేసిన పారిశ్రామికోత్పత్తి..
# కీలక రంగాలు కుదేలు

గనులు, విద్యుదుత్పత్తిలో నిస్తేజం
జూన్‌లో 1.5 శాతంగానే వృద్ధిరేటు
గత నెల 10 నెలల కనిష్ఠానికి ఐఐపీ పతనం



దేశంలో కీలక రంగాలు కుదేలవుతున్నాయి. ఆర్థిక, వ్యాపార, పారిశ్రామిక వృద్ధికి దోహదపడే అంశాల్లో నిస్తేజం కనిపిస్తున్నది. అసలే అంతర్జాతీయంగా విపత్కర పరిస్థితులు నెలకొన్న వేళ.. ఈ ప్రతికూల సంకేతాలు కలవరపాటుకు గురిచేస్తున్నాయిప్పుడు. గడిచిన 4 నెలలుగా భారతీయ పారిశ్రామికోత్పత్తి సూచీ కదలికలు తీవ్ర నిరాశనే మిగులుస్తున్నాయి. అంతకంతకూ పతనమవుతున్న ఉత్పాదక వృద్ధి.. గత నెల జూన్‌లో 10 నెలల కనిష్ఠాన్ని తాకుతూ 1.5 శాతానికి పరిమితమైంది. గనులు, విద్యుత్తు రంగాల్లో ఉత్పత్తి నత్తనడకన సాగుతున్నదని తాజాగా విడుదలైన కేంద్ర ప్రభుత్వ గణాంకాలే చెప్తుండటం గమనార్హం. న్యూఢిల్లీ, జూలై 28: దేశీయ పారిశ్రామిక రంగాన్ని నిస్తేజం ఆవరించింది. ఈ ఏడాది మొదలు పారిశ్రామికోత్పత్తి క్షీణిస్తున్నది మరి. మార్చి నుంచి క్రమేణా పడిపోతున్న వృద్ధిరేటు.. గత నెల దాదాపు ఏడాది కనిష్ఠాన్ని తాకింది. జూన్‌లో 10 నెలల కనిష్ఠ స్థాయిని సూచిస్తూ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) 1.5 శాతానికే పరిమితమైందని సోమవారం విడుదలైన అధికారిక గణాంకాల్లో తేలింది. గత ఏడాది ఆగస్టు తర్వాత ఈ స్థాయిలో ఉత్పాదక వృద్ధి నమోదు కావడం ఇదే తొలిసారి. ఇక నిరుడు జూన్‌లో 4.9 శాతం వృద్ధిని ఐఐపీ చూపింది.


### గనులు, విద్యుత్తు రంగాలు డీలా

గనులు, విద్యుత్తు రంగాల్లో ఉత్పాదకత డీలా పడింది. అయితే దేశ ఆర్థిక ప్రగతికి రథ చక్రాలైన ఈ రెండు రంగాల్లో మందగమనం ఇలాగే కొనసాగితే.. మొత్తం జీడీపీ వృద్ధిని అది ప్రభావితం చేస్తుందన్న ఆందోళనలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. ఏడాది క్రిందటితో పోల్చితే ఈ జూన్‌లో గనుల రంగంలో ఉత్పత్తి వృద్ధిరేటు 10.3 శాతం నుంచి 8.7 శాతానికి తగ్గింది. ఫలితంగా విద్యుదుత్పత్తిపై పెద్ద ఎత్తునే ప్రభావం పడింది. పోయినసారి జూన్‌లో దేశీయ విద్యుదుత్పత్తిలో 8.6 శాతం వృద్ధి నమోదైంది. కానీ ఈ జూన్‌లో 2.6 శాతంగానే ఉన్నది. ఇప్పటికీ దేశంలో విద్యుత్తు అవసరాలు అత్యధికంగా తీరేది బొగ్గు ద్వారానే. దీంతో తగ్గిన బొగ్గు ఉత్పత్తి ప్రభావం.. వెంటనే విద్యుత్తు తయారీపై కనిపించిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### తయారీ వృద్ధీ అంతంతే..

కీలకమైన తయారీ రంగంలోనూ గత నెల వృద్ధిరేటు అంతంతమాత్రంగానే ఉన్నది. గత ఏడాది జూన్‌లో 3.5 శాతంగా నమోదవగా, ఈ జూన్‌లో అది 3.9 శాతానికి పెరిగిందని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) తమ తాజా నివేదికలో వెల్లడించింది. కాగా, ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో ఐఐపీ వృద్ధి కేవలం 2 శాతంగానే ఉన్నది. ఏడాది క్రితం 5.4 శాతంగా ఉండటం గమనార్హం. దీంతో 11 నెలల కనిష్ఠానికి దిగజారినైట్టెంది. ఈ ఏడాది జనవరి-మార్చిలో 4 శాతంగా ఉన్నట్టు ఎన్ఎస్‌వో చెప్తున్నది. ఇదిలావుంటే ఈ ఏడాది మే నెలలో ఐఐపీ వృద్ధిరేటును ఎన్ఎస్‌వో సవరించింది. ముందుగా 1.2 శాతంగా ప్రకటించగా, దాన్నిప్పుడు 1.9 శాతానికి పెంచింది.

## ఇది దేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ రైల్వే స్టేషన్.. విమానాశ్రయం లాంటి సౌకర్యాలు



భారతదేశంలో విమానాశ్రయం లాంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్న ఒక ప్రైవేట్ రైల్వే స్టేషన్ ఉంది. ఇది దేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ రైల్వే స్టేషన్. ఈ స్టేషన్‌నుమోడ్‌లో పునరాభివృద్ధి చేశారు. దీనికి 5 స్టార్ రేటింగ్ లభించింది.

భారతదేశంలో ప్రభుత్వం రైల్వేలను నియంత్రిస్తుంది. అందువల్ల అన్ని రైల్వే స్టేషన్లు ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నాయి. అయితే దేశంలో ఒక రైల్వే స్టేషన్ ఉంది. దీనిని ప్రైవేట్ రైల్వే స్టేషన్ అని పిలుస్తారు.

1 / 5

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో రాణి కమలపతి రైల్వే స్టేషన్ ఉంది. ఇది దేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ రైల్వే స్టేషన్. ఈ స్టేషన్‌ను మోడ్‌లో పునరాభివృద్ధి చేశారు. ఇది ప్రపంచ స్థాయి స్టేషన్.

2 / 5



రాణి కమలపతి రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు విమానాశ్రయం లాంటి సౌకర్యాలు ఉన్నాయి. సౌకర్యం కోసం అనేక ఆధునిక సౌకర్యాలు కల్పించారు.

3 / 5

ఈ స్టేషన్‌లో పార్కింగ్, 24ఐ7 పవర్ బ్యాకప్, తాగునీటి సౌకర్యాలు, ఎసి లాబీ, ఆధునిక కార్యాలయాలు, దుకాణాలు, హై-స్పీడ్ ఎస్కలేటర్లు, లిఫ్టులు, ఆటోమొబైల్ షోరూమ్‌లు, కన్వెన్షన్ సెంటర్, హోటళ్ళు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉన్నాయి.

4 / 5








రాణి కమలాపతి రైల్వే స్టేషన్‌కు ద్వారా సస్టైనబిలిటీ సర్టిఫికేట్‌లో 5 స్టార్ రేటింగ్ లభించింది. పునరుత్పాదక శక్తి వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఈ స్టేషన్‌లో సౌర విద్యుత్ ఉత్పత్తిని కూడా ఏర్పాటు చేశారు.

## బ్యాంకుల్లో రూ.67,003 కోట్లు ఎవరివి..?
# ఆర్బీఐకి తలనొప్పిగా మారిన ఈ భారీ డిపాజిట్లు!




మీ కుటుంబ సభ్యుడు లేదా మరణించిన బంధువు మిమ్మల్ని బ్యాంకు ఖాతాలో నామినీగా ప్రకటించినట్లయితే, మీరు చెల్లుబాటు అయ్యే పత్రాలతో బ్యాంకులో జమ చేయని క్లెయిమ్ చేయని మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. కొన్ని పత్రాలను పూర్తి చేసిన తర్వాత.. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు భారత రిజర్వ్ బ్యాంక్ నియంత్రణలో ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు దేశంలోని రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం పనిచేస్తాయి. ఇటీవల సోమవారం పార్లమెంటుకు బ్యాంకులలో (ప్రైవేట్ బ్యాంకులతో సహా) ఉన్న మొత్తం అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు జూన్ 30, 2025 నాటికి రూ. 67,003 కోట్లకు చేరుకున్నాయని ఆర్బీఐ డేటా చెబుతోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం, ఇందులో రూ.58,330.26 కోట్లు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉండగా, రూ.8,673.72 కోట్లు ప్రైవేట్ బ్యాంకుల్లో డిపాజిట్ అయ్యాయి. దీనిని వీటిని ఎవరూ క్లెయిమ్ చేయలేదు.

### అత్యధికంగా క్లెయిమ్ చేయని మొత్తం ఎస్‌బీఐ వద్ద:

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అగ్రస్థానంలో ఉంది. రూ.19,329.92 కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయి. దీని తరువాత పంజాబ్ నేషనల్ బ్యాంక రూ.6,910.67 కోట్లు, కెనరా బ్యాంక్ రూ.6,278.14 కోట్లు ఉన్నాయి. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు. ప్రైవేట్ బ్యాంకుల్లో, ఐసిఐసిఐ బ్యాంక్ అత్యధికంగా రూ.2,063.45 కోట్ల అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌లను కలిగి ఉంది. దీని తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ రూ.1,609.56 కోట్లకు క్లెయిమ్‌దారులు లేరు. అలాగే యాక్సిస్ బ్యాంక్ రూ.1,360.16 కోట్లకు క్లెయిమ్‌దారులు లేరు.

### క్లెయిమ్ చేయని మొత్తాన్ని మీరు ఎలా క్లెయిమ్ చేసుకోవచ్చు?

మీ కుటుంబ సభ్యుడు లేదా మరణించిన బంధువు మిమ్మల్ని బ్యాంకు ఖాతాలో నామినీగా ప్రకటించినట్లయితే, మీరు చెల్లుబాటు అయ్యే పత్రాలతో బ్యాంకులో జమ చేయని క్లెయిమ్ చేయని మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. కొన్ని పత్రాలను పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ క్లెయిమ్ చేయని మొత్తాన్ని మీ ఖాతాకు బదిలీ చేస్తుంది. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మాట్లాడుతూ, ప్రస్తుతానికి ప్రభుత్వం ఏ వర్చువల్ డిజిటల్ ఆస్తి ను సాధారణ ఆర్థిక మార్కెట్లో చేర్చడానికి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ ను ప్రవేశపెట్టే ప్రణాళికలు లేవని అన్నారు. వినియోగదారులు, హోల్డర్లు, వ్యాపారులను రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక, ఆర్థిక, కార్యాచరణ, చట్టపరమైన, భద్రతా ప్రమాదాల వంటి నష్టాల గురించి హెచ్చరించిందని ఆయన అన్నారు. దీనితో పాటు ఆర్బీఐ మే 31, 2021 నాటి తన సర్క్యులర్‌లో వర్చువల్ కరెన్సీలో లావాదేవీలపై పూర్తి కస్టమర్ డ్యూ డిలిజెన్స్ చేయాలని, మనీలాండరింగ్‌ను నిరోధించాలని, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడాన్ని నిరోధించాలని, అలాగే 2002 కింద అన్ని నియమాలను పాటించాలని దాని నియంత్రిత సంస్థలకు సూచించిందని చౌదరి చెప్పారు.

## ఐఫోన్లపై అదిరే డిస్కౌంట్లు.. ఫ్లిప్‌కార్ట్ ఫ్రీడమ్ సేల్‌లో వీటిపై బంపర్ ఆఫర్స్..

ఫ్లిప్‌కార్ట్ ఫ్రీడమ్ సేల్‌లో అదిరే ఆఫర్లు అందుబాటులో ఉండనున్నాయి. ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్, ప్రో మాక్స్ మోడళ్లపై భారీ డిస్కౌంట్లను పొందవచ్చు. సేల్‌లో బ్యాంక్ ఆఫర్‌లు, ఎక్స్ఛేంజ్ డీల్స్, తక్షణ క్యాష్‌బ్యాక్ ద్వారా వేల రూపాయలు ఆదా చేసుకోవచ్చు. ఆఫర్ల గురించి అనేవి ఈ స్టోరీలో తెలుసుకుందాం.. ఆన్‌లైన్‌లో తక్కువ ధరకే ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర వస్తువులు కావాలనుకునే వారికి గుడ్ న్యూస్. అమెజాన్, ఫ్లిప్ కార్ట్ సంస్థలు ప్రత్యేక సేల్‌ను తీసుకొచ్చాయి. అమెజాన్ సేల్ అగస్టు 1నుంచి ప్రారంభం కానుండగా.. ఫ్లిప్ కార్ట్ సేల్ అగస్టు 2 నుంచి ప్రారంభం కానుంది. ఫ్లిఫ్‌కార్ట్‌లో అదిరే డిస్కౌంట్లు అందుబాటులో ఉండనున్నాయి. మీరు ఐఫోన్ కొనాలని ఆలోచిస్తుంటే ఇదొక గొప్ప అవకాశం. ఫ్లిప్‌కార్ట్ ఫ్రీడమ్ సేల్‌లో బంపర్ ఆఫర్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ సేల్‌లో ఖరీదైన స్మార్ట్‌ఫోన్‌లను అతి తక్కువ ధరకే కొనుగోలు చేయవచ్చు. ఈ సేల్‌లో ఐఫోన్ మోడళ్లపై అదిరిపోయే డిస్కౌంట్లు ఉన్నాయి. ఫ్లిప్‌కార్ట్ ఫ్రీడమ్ సేల్ ప్లస్, వీఐపీ యూజర్లకు ఒకరోజు ముందుగానే అంటే అగస్టు 1నుంచే యాక్సెస్ లభిస్తుంది.

### ఐఫోన్స్‌పై బంపర్ డిస్కౌంట్

ఈసారి ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్, ఐఫోన్ 16 ప్రో మాక్స్ వంటి మోడళ్లపై గొప్ప ఆఫర్‌లు అందుబాటులో ఉండబోతున్నాయి. నివేదికల ప్రకారం.. ఐఫోన్ 16 (128%) ధర రూ. 79,900 నుండి దాదాపు రూ. 59,999 వరకు తగ్గే ఛాన్స్ ఉంది. రూ.1,29,900 ధరకు లభించే ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ రూ.1,09,999 కే అందుబాటులో ఉండే అవకాశాలు ఉన్నాయి. దీంతో పాటు మీరు పాత ఫోన్‌ను ఎక్స్ఛేంజ్ చేస్తే దానిపై కూడా రూ.5,000 నుండి రూ.10,000 వరకు ఆదా చేసుకోవచ్చు.




### బ్యాంక్ ఆఫర్‌లు అదనపు డిస్కౌంట్లు

యాక్సిస్ బ్యాంక్, బ్యాంక్ కార్డులతో చెల్లింపుపై 15 శాతం తక్షణ డిస్కౌంట్ కూడా పొందవచ్చు. సూపర్‌కాయిన్‌లతో అదనంగా 10 శాతం క్యాష్‌బ్యాక్ పొందవచ్చు. సేల్‌లో ఏమి అందుబాటులో ఉంటుంది? ఈ ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో ఐఫోన్ మాత్రమే కాకుండా, శామ్‌సంగ్ గెలాక్సీ 24, నథింగ్ ఫోన్ 3%, వన్ ప్లస్12 , వివో, రియల్ మీ ఫ్లాగ్‌షిప్ ఫోన్‌లపై భారీ డిస్కౌంట్లు ఉండనున్నాయి.

### ఈ విషయాలను గుర్తుంచుకోండి

సేల్ ప్రారంభమైన వెంటనే డీల్‌లు త్వరగా ముగియవచ్చు. కాబట్టి ముందస్తు యాక్సెస్ పొందేలా చూడండి. ఫ్లిప్‌కార్ట్ యాప్ లేదా అధికారిక వెబ్‌సైట్‌లో మాత్రమే షాపింగ్ చేయడం. అనవసర లింక్‌పై క్లిక్ చేసి మోసపోకుండా అప్రమత్తంగా వ్యవహరించండి.

## భారత్‌లో ఆన్‌లైన్ షాపింగ్ గురించి విస్తుపోయే విషయాలు..! తెలిస్తే అవాక్కే..

భారతదేశ మొత్తం రిటైల్ అమ్మకాలలో ఈ-కామర్స్ వాటా 7శాతం. ఇంటర్నెట్ ఉపయోగించే 850 మిలియన్ల మందిలో 25శాతం కంటే తక్కువ మంది ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ-కామర్స్ రాబోయే కాలంలో మరింత వృద్ధి చెందుతుందని మెకిన్సే నివేదిక తెలిపింది. ఇప్పుడు అంతా ఆన్‌లైన్ మయం. ఏది కొనాలన్న, ఏది తినాలన్న ఆన్‌లైన్‌నే ఆశ్రయిస్తున్నారు జనాలు. ఆన్‌లైన్ షాపింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అటు ఈ కామర్స్ సంస్థలు, కొన్ని యాప్స్ మంచి మంచి ఆఫర్స్ ఇస్తుండడంతో ఎక్కువగా ఆన్‌లైన్‌లోనే కొంటున్నారు. అయితే ఆన్‌లైన్ షాపింగ్‌కు సంబంధించి మెకిన్సే నివేదిక సంచలన విషయాలను బయటపెట్టింది. కేవలం 20 నుంచి 25 శాతం మంది మాత్రమే ఆన్‌లైన్ షాపింగ్ చేస్తున్నారని తేలింది. అంటే 850 మిలియన్ల ఇంటర్నెట్ వినియోగదారులలో 200 మిలియన్ల కంటే తక్కువ మంది మాత్రమే ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నారు.

### ఇతర దేశాలతో పోలిస్తే..?

అమెరికా, చైనా మొదలైన అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే, మన దేశంలో ఈ-కామర్స్ వ్యాపారం తక్కువ స్థాయిలోనే ఉంది. ఆ దేశాలలో 85 శాతం కంటే ఎక్కువ మంది ఇంటర్నెట్ యూజర్స్ ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నారు. కానీ మన దగ్గర అది 20-25 శాతం మాత్రమే ఉంది. అయితే భవిష్యత్ లో ఇది భారీగా పెరిగే అవకాశం ఉందని మెకిన్సే నివేదిక అంచనా వేస్తోంది. దీనికి నిదర్శనమే గత కొన్నేళ్లుగా దేశంలో ఈ-కామర్స్ కార్యకలాపాలు బలంగా పెరుగడం. ఇప్పుడిప్పుడే ఆన్‌లైన్ షాపింగ్ బాగా పెరుగుతోంది. అలాగే ఈ రంగంలో కొత్త కొత్త ఆవిష్కరణలు కనిపిస్తున్నాయి. వస్తువులను చాలా త్వరగా డెలివరీ చేసే క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు అందుబాటులోకి వచ్చాయి. భారత్‌లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రిటైల్ అమ్మకాలలో ఈ-కామర్స్ వాటా 7 నుండి 9 శాతం మాత్రమే ఉంవది. 2024 25కు వచ్చేసరికి అది పెరిగింది. ఇక రానున్న నాలుగు నుండి ఐదేళ్లలో రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. 2030 నాటికి రిటైల్ అమ్మకాలలో ఈ-కామర్స్ వాటా 15 నుండి 17 శాతం ఉంటుందని అంచనా. ఇప్పటికే ఎన్నో సంస్థలు వేగంగా డెలివరీ చేస్తున్నాయి. టైర్-టూ, టైర్-త్రీ నగరాల నుండి ఆన్‌లైన్ షాపింగ్‌కు డిమాండ్ పెరుగుతోంది. మెట్రో, టైర్-వన్ నగరాల కంటే ఈ నగరాల్లో వేగంగా ఆదాయ వృద్ధి ఉంది. టైర్-టూ నగరాల్లో నెలవారీ ఆదాయాలు 2023-2024 మధ్య 18 శాతం పెరిగాయి. ఇది పెద్ద నగరాల్లో కనిపించే వృద్ధి కంటే ఎక్కువ




తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
గురువారం 31 - 07 - 2025

# నైట్ షెడ్యూల్ టైం..


## రాంచరణ్ పెద్ది షూటింగ్ ఇప్పుడెక్కడ జరుగుతుందో తెలుసా..?

ఉప్పెన ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వంలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ నటిస్తోన్న చిత్రం పెద్ది. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఏఆర్ రహమాన్ మ్యూజిక్, బ్యాగ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. పెద్ది షూటింగ్‌కు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం నైట్ (రాత్రిపూట) షూటింగ్ కొనసాగుతుంది. రామోజీఫిలింసిటీలో రాంచరణ్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఈ షెడ్యూల్‌లో జాన్వీకపూర్, రాంచరణ్‌పై వచ్చే పాటను కూడా షూట్ చేయనున్నారట. త్వరలోనే షూటింగ్‌కు సంబంధించిన మరిన్ని వివరాలపై క్లారిటీ రానుందని తెలుస్తోంది. పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. శంకర్ డైరెక్షన్‌లో వచ్చిన గేమ్ ఛేంజర్ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. దీంతో ఉప్పెన డైరెక్టర్‌తో ఈ సారి ఎలాగైనా మంచి హిట్టుకొట్టాలని చూస్తున్నాడు.



# ఫ్యాషన్‌షోలో తళుక్కుమన్న జాన్వీ కపూర్






# భయపెట్టిస్తోన్న ప్రభాస్ తాత

గ్లోబల్ స్టార్ ప్రభాస్ టాలీవుడ్ దర్శకుడు మారుతి డైరెక్షన్‌లో నటిస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ రాజాసాబ్ హార్రర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో మలయాళ భామ మాళవిక మోహనన్ ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఫైనల్‌గా ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేస్తున్నారు. కాగా ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ చిత్రంలో సంజయ్ దత్ ప్రభాస్ తాత పాత్రలో నటిస్తున్నాడు. మున్నాభాయ్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ రాజాసాబ్ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడని తెలియజేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. భారీగా పెరిగిన తలవెంట్రుకలు, గడ్డంతో సంజూ బాబా పాత్ర సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు తాతా స్టైల్ చెప్పకనే చెబుతోంది. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ సరికొత్త లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇవ్వడం పక్కా అని క్లారిటీ ఇచ్చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ మోషన్ పోస్టర్ రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన విషయం తెలిసిందే.



# ప్రభాస్ మనసు గెలుచుకున్న మహావతార్ నరసింహ..

## పవర్ ఫుల్ విజన్ అంటూ కామెంట్

హరిహర వీరమల్లు చిత్రం రిలీజ్ అయిన తర్వాతి రోజు సైలెంట్‌గా థియేటర్స్‌లోకి వచ్చి కేవలం మౌత్ టాక్‌తో భారీ కలెక్షన్స్ సాధిస్తున్న చిత్రం మహావతార్ నరసింహ. 50 ఏళ్ల క్రితం వచ్చిన క్లాసిక్ మూవీ "భక్త ప్రహ్లాద" తెలుగు సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. శ్రీ మహావిష్ణువు భక్తుడైన ప్రహ్లాదుని జీవితం ఆధారంగా రూపొందిన ఈ చిత్రం, అప్పట్లో అన్ని వర్గాల ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఎస్వీ రంగారావు హిరణ్యకశిపుడిగా, అంజలీదేవి ప్రహ్లాదుని తల్లిగా, తరుణ్ మదర్ రోజారమణి ప్రహ్లాదుడిగా నటించిన ఈ చిత్రానికి చిత్రపు నారాయణమూర్తి దర్శకత్వం వహించారు. మెయ్యప్పన్ నిర్మించిన ఈ చిత్రం ప్రహ్లాదుడి కథను సినిమాటిక్ రిఫరెన్స్‌గా నిలిచిపోయింది. అయితే, ఇప్పుడు ఆ గొప్ప కథను ఆధునిక సాంకేతికతతో, అద్భుతమైన విజువల్స్‌తో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది హోంబలే ఫిల్మ్స్. మహా విష్ణువు దశావతారాల ఆధారంగా వరుసగా సినిమాలు చేయనున్న నేపథ్యంలో మరో నిర్మాణ సంస్థ క్లీమ్ ప్రొడక్షన్స్ తో చేతులు కలిపింది హోంబలే. మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన తొలి చిత్రం మహావతార్ నరసింహ కాగా, ఇది బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షం కురిపిస్తుంది. ఈ 3డీ యానిమేషన్ మూవీలో మొదటి సగభాగ నిమిషాలు, చివరి అరగంట భారీ ఎమోషనల్ హైలైట్‌గా నిలుస్తున్నాయని ప్రేక్షకులు చెబుతున్నారు. థియేటర్లలో ఈలలు, కేకలతో సందడి మామూలుగా లేదంటూ రివ్యూస్ వెల్లువెత్తుతున్నాయి. సినిమా లోని గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ ప్రపంచ స్థాయిలో ఉందన్న ప్రశంసలు వినిపిస్తున్నాయి. పురాణాలను ఆధునిక తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా చెప్పే ప్రయత్నంగా ఈ మూవీ నిలుస్తోంది. తాజాగా ఈ చిత్రాన్ని వీక్షించిన ప్రభాస్ మూవీపై ప్రశంసల జల్లు కురిపించారు. పవర్ ఫుల్ విజన్‌తో మహావతార నరసింహ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన హోంబలే ఫిల్మ్స్ కి శుభాకాంక్షలు. సినిమా చాలా బాగుంది.యాక్షన్ సన్నివేశాలు, యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన సన్నివేశాలు అద్భుతం. దర్శకుడు అశ్విన్ కుమార్, చిత్ర బృందానికి నా అభినందనలు అని పేర్కొన్నారు. ప్రభాస్ ఈ సినిమాపై తన అభిప్రాయం వ్యక్తం చేసినందుకు హోంబలే చిత్రబృందం కృతజ్ఞతలు తెలియజేసింది.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332